గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 195, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, గురువారం - 22 - ఆగష్టు - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



### నలబై ఐదేళ్ల తర్వాత పోలాండ్ లో పర్యటించనున్న తొలి భారత ప్రధానిగా మోదీ
చివరిసారిగా 1979 లో ఆ దేశానికి వెళ్లిన మొరార్జీ దేశాయ్

2లో



### సెక్షన్ 306ను అమలు చేయాలంటే ఆత్మహత్యకు పురికొల్పినట్టు ఆధారాలుండాలి



2

### హసీనాను విచారించాలి..
## మాకు అప్పగించండి
భారత్ కు బంగ్లా పార్టీ డిమాండ్
బంగ్లా మాజీ ప్రధానికి భారత్ ఆశ్రయమివ్వడం విచారకరమని వ్యాఖ్య

## దేవుళ్లపై ఒట్లు వేసి మరీ మాట తప్పారు



2లో

- రేవంత్ రెడ్డి పాలనలాగే కేసీఆర్ పాలన సాగుతోంది: కిషన్ రెడ్డి
- ఎన్నికల హామీలకు కాంగ్రెస్ తూట్లు పొడుస్తోందని విమర్శ
- రుణమాఫీని సీఎం గందరగోళంగా మార్చివేశారని ఆగ్రహం

# ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం భూ సేకరణ ప్రారంభించండి

- భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం అందించండి
- ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలి
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి - ఆమన్‌గల్ - షాద్‌నగర్ - చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలి




హైదరాబాద్ : రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు మిగతా..2లో




### రూ.2 లక్షల రుణమాఫీ
## హామీ బూటకం
రేపటి రైతుల ధర్నాలు మొదటి అడుగు మాత్రమే..

రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి

ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్లు శిక్షలు పడే కేసులు

ప్రజల దృష్టి మళ్లించేందుకు బజారు భాష..

హైదరాబబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్ధసత్యాలు, అసత్యాలన్నారు. మిగతా..2లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్ లు దొంగ నాటకాలు ఆడుతున్నాయి



2లో

- కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనం కాబోతోంది..
- బీఆర్ఎస్ రాజ్యసభకు ఎందుకు పోటీ చేయడం లేదు..
- మాకు 39 మంది ఎమ్మెల్యేలు ఉంటే పోటీ చేసే వాళ్లం
- కాంగ్రెస్ అభ్యర్థి.. బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీల ఉమ్మడి అభ్యర్థి. కాంగ్రెస్ లో కేసీఆర్ ఆడిందే ఆట పాడిందే పాట
- కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు

### ఓటుకు నోటు కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పునే
# సమర్థించిన సుప్రీంకోర్టు

ఓటుకు నోటు కేసులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి భారీ ఊరట

అమరావతి: ఓటుకు నోటు కేసులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి భారీ ఊరట లభించింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబును నిందితుడిగా చేర్చాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మంగళగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణా రెడ్డి వేసిన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఆళ్ల రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్లను జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అరవింద్‌కుమార్ ధర్మాసనం బుధవారం విచారణ జరిరింది. ఆర్కే తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఫోన్ మాట్లాడుతూ చంద్రబాబు రెడ్ హ్యాండెండ్‌గా దొరికిపోయారని.. ఆయనకు సంబంధించిన కాల్ రికార్డ్స్ ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి ఓటేస్తే రూ.5కోట్లు ఇస్తానని, అదే గైర్హాజరైతే రూ.2 కోట్లు ఇస్తానని రేవంత్ రెడ్డితో బేరసారాలు జరిపించారని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సమర్థించింది.



2లో

రాజకీయ కక్ష సాధింపులకు న్యాయస్థానాన్ని వేదికగా మార్చుకోవద్దంటూ ఆర్కేను సుప్రీంకోర్టు మందలించింది.

ఆధార రహిత అంశాలను తీసుకొచ్చి కోర్టుతో ఆటలాడుకోవద్దని హెచ్చరించింది.

### ప్రభుత్వంపై ప్రతినెలా రూ.260 కోట్ల వరకు అదనపు భారం!



2లో

- ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై సిద్ధమైన నివేదిక
- అదనంగా 2వేల బస్సులు, 3500 మంది డ్రైవర్లు అవసరమన్న అధికారులు



### జనవరి నుంచి
## జన్మభూమి 2.0
- ముందుకు వచ్చే వారితో కలిసి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు
- ఐదేళ్లలో 17,500 కి.మీ మేర సీసీ రోడ్లు, 10,000 కి.మీ డ్రైనేజ్ కాల్వలు నిర్మిస్తాం
- పంచాయతీరాజ్‌కు ఇవ్వాల్సిన రూ.990 కోట్లు వెంటనే విడుదల చేస్తాం: సీఎం చంద్రబాబు

### ప్రగతి భవన్ (ఇప్పుడు ప్రజాభవన్)
## గేట్ల ముందు పడిగాపులు పడేలా
### ఆహంకారమా? .. కుంగుబాటా?



హైదరాబాద్ :గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం బీఆర్ఎస్ కు మరీ ముఖ్యంగా ఆ పార్టీ అధినేతకు భారీ షాక్ అనే చెప్పాలి. తెలంగాణలో తన మాటకు తిరుగులేదు అన్న రీతిలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని తన నోటి మాటతో, కను సైగతో శాశించిన కేసీఆర్ ఆ ఓటమి తరువాత సైలెంటైపోయారు. ఒక వేళ అయనా మాట్లాడినా పట్టించుకునే వారూ, లెక్క చేసే వారూ లేకుండా పోయారు.

# విశాఖ ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ప్రమాణం

- మండలి చైర్మన్ కొయ్యే మోషెన్‌రాజు తన చాంబర్‌లో బొత్సచేత ప్రమాణం
- ప్రజలకిచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలి
- రాబోయే కాలంలో విశాఖను,ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతా



అమరావతి : వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ బుధవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గా ప్రమాణం చేశారు. మండలి చైర్మన్ కొయ్యే మోషెన్‌రాజు తన చాంబర్‌లో బొత్సచేత ప్రమాణం చేయించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శాసనసభ, శాసన మండలిలో ప్రజల కోసం నిలబడతామని , ప్రజా సమస్యలను మండలి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రజలకిచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. పార్టీ అధిష్టానం మేరకు బాధ్యతయుతంగా ప్రజల తరుపున మండలి లో చిత్తశుద్ధితో పోరాటం చేస్తానని వెల్లడించారు. రాబోయే కాలంలో విశాఖను,ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని వెల్లడించారు. ప్రస్తుతానికి వైసీపీ పార్టీది మిగతా..2లో

## 14వ వార్డు కౌన్సిలర్ స్వర్గీయ శ్రీ మర్రిపోచయ్య అకాల మరణం రెండు నిమిషాలు మౌనం పాటించిన



మెట్ పల్లిగౌతమ్ న్యూస్): పట్టణం లో మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి రణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని పాలకవర్గం మరియు ఉద్యోగస్తులు 14వ వార్డు కౌన్సిలర్ స్వర్గీయ శ్రీ మర్రిపోచయ్య అకాల మరణం చెందినందున రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించినారు చైర్పర్సన్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు ఆయన చేపల మార్కెట్ కట్టించడానికి ఎంతో కృషి చేసినారు ఆయన మా నుండి దూరం అవడం చాలా బాధాకరంగా ఉందని తెలిపినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ డి ఈ నాగేశ్వరరావు కౌన్సిలర్స్ ఆప్షన్ మెంబర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## కొల్లాపూర్ లో కరెంట్ కష్టాలు

### విద్యుత్ శాఖ నిర్లక్ష్యం



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరోగౌతమ్ న్యూస్): ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల మూలంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో ప్రతినిత్యం కరెంటు కోతలు విధిస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ కొల్లాపూర్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ ఆరోపించారు, ఈ మధ్యకాలంలో కొల్లాపూర్ మున్సిపాలిటీ పట్టణంలో ఈ మధ్యకాలంలో కురుస్తున్న వర్షాలకు. విద్యుత్తు అంతరాయం కలుగుతుందని సమయం సందర్భం లేకుండా పగలు ఎప్పుడు వస్తుందో రాత్రి ఎప్పుడు పోతుందో తెలవని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, విద్యుత్ శాఖ అధికార నిర్లక్ష్యం వల్ల విద్యుత్ అంతరాయం వల్ల ఇండ్లలో ఉండే మహిళలకు చిన్నారులకు. దోమ కాటు వల్ల విష జ్వరాలు వస్తున్నాయి. బయటికి వస్తే కుక్కలు పాముల బెడద మరియు ఈగలతో దోమలు కుట్టి ప్రజలు మలేరియా టైపాడ్ డెంగ్యూ జ్వరాలతో కొల్లాపూర్ లో పట్టణ ప్రజలు రోగాలతో ప్రతి హాస్పిటల్స్ వద్ద క్యూ కట్టవలసి వచ్చింది దయచేసి మున్సిపల్ కమిషనర్ అన్ని వార్డులకు ఫాగ్ మిషన్ చె ఫాగ్ చేయించండి దయచేసి రోగాలను నివారించాలని ఆయన డిమాండ్ అంతేకాక ప్రభుత్వ యంత్రాంగం సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యంగా వహించడం ఆ తర్వాత శృతిమించినంక చేతులు దులుపుకోవడం వంటి పద్ధతి మానుకోవాలని సంక్షేమం పైన ప్రజల పట్ల దృష్టి పెట్టాలని,కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల వైద్యశాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం, మున్సిపాలిటీలో పనిచేస్తున్న అధికారులు కూడా నిమ్మకు నీలెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రధానంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగడం వల్లనే ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తక్షణమే విద్యుత్తు తరపరలో అంతరాయం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు,

## రుణమాఫీ పై టిఆర్ఎస్ ధర్నా నిరసన!!

### అధికార పక్షంపై కదం తొక్కిన ప్రతిపక్షం!!



నాగర్ కర్నూల్, వనపర్తి గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీ రామారావు పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల పూర్తి రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీ విస్మరించిన అధికార కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 22 గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ధర్నా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వనపర్తి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టుయాదవ్. టిఆర్ఎస్ పార్టీ నాయకులు వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, గంధం పరంజ్యోతి తెలిపారు, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు కేవలం 50% మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతుల పక్షాన ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు, ఉదయం 10 గంటలకు వనపర్తి ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి జిల్లాలోని జిల్లా కేంద్రంలోని బి,ఆర్,ఎస్ పార్టీ వనపర్తి మండల మరియు వనపర్తి పట్టణపార్టీ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు, రైతు సమితి అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారులు, అన్ని గ్రామాల - అధ్యక్ష కార్యదర్శులు, పట్టణ పార్టీ అధ్యక్షులు - మండల పార్టీ అధ్యక్షులు,బి,ఆర్,ఎస్ పార్టీ అనుబంధ సంఘాలు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, మహిళా, యువత, రైతు, సంఘాల నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు,

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎం.ఈ.ఓ



సత్తుపల్లిగౌతమ్ న్యూస్): సత్తుపల్లి పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి చలంచర్ల వెంకటేశ్వరరావు బుధవారం పరిశీలించారు.పాఠశాలలోని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.పిల్లలకందిస్తున్న భోజన నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో ప్రతిరోజు వడ్డించే మెనూ అడిగి తెలుసుకున్నారు.వ్యాధులు ప్రబలే సీజన్ కావడంతో విద్యార్థులు రోగాల బారిన పడకుండా వంట కార్మికులు తీసుకోవాల్సిన శుభ్రత నియమాల గురించి చర్చించారు.విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కలిగించారు.జ్వరాల భారిన పడకుండా ఉండేందుకు పిల్లలకు జాగ్రత్తలు వివరించారు.అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను తనికీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు బడికి వచ్చేలా చూస్తూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల అభ్యసనా ఫలితాలను మెరుగు పరిచేలా బోధన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుధాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు లాల్ అహ్మద్,శేషకుమార్,నర్సింహారావు ,కంభంపాటి వెంకటేష్,వీ.రాస్వామి పాల్గొన్నారు

## 55వేల విలువ కలిగిన సిసి కెమెరాలు బహూకరించిన

### ఏటూరు నాగారం సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ



ఏటూరు నాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరు నాగారం కి 55వేల విలువ కలిగిన సిసి కెమెరాలు, ఏటూరు నాగారం సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ వారు ఎర్రబెల్లి మనోజ్,వంగరి సుధాకర్, ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ కి అందజేశారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాలని. కోరారు. సి సి కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని. దొంగతనాలు నిర్మూలించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో నేరాలను నియంత్రించడం కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పూర్తిగా సామాజిక పర్యవేక్షణ మరియు నియంత్రణ పద్ధతులలో గణనీయమైన పెరుగుదల మరియు ప్రపంచవ్యాప్తంగా నేర నిరోధక చర్యలు తీసుకోవడం కోసం ఎంత గానో ఉపయోగ పడుతుంది అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏటూరు నాగారం సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మానుకోట బంద్ విజయవంతం

### జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బి.ఎస్.పి డిమాండ్

### బి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్



మానుకోట జిల్లా గౌతమ్ న్యూస్): భారత్ బంద్ లో పాల్గొన్న బి.ఎస్.పి నాయకులు ఆర్థిక వెనుకబాటు తో కాకుండా జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ లను వర్గీకరించి రిజర్వేషన్లు కల్పించాలని బి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీ , ఎస్టీ సంఘాలు ఇచ్చిన భారత్ బంద్ కార్యక్రమం కు బీఎస్పీ అధినేత్రి, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి పిలుపు మేరకు బుధవారం దేశ వ్యాప్తంగా బి.ఎస్.పి నాయకులు బంద్ లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం జాతీయ మాల మహానాడు నాయకులతో కలిసి ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టడం జరిగింది. అనంతరం జిల్లా కేంద్రం లో అన్ని బజార్లు బైక్ ల తో తిరుగుతూ శాప్ లను మూసివేయించడం జరిగింది. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కుట్ర కొంత మంది నాయకుల స్వలాభం కోసమేనని ఆయన ఆరోపించారు. బీసీ వర్గీకరణ గతం లోనే చేసినప్పటికీ బీసీ లల్లో తెలంగాణ లో 38 ఉప కులాలు నేటికీ సంచార జాతులుగానే వున్నాయని తెలిపారు. అలాంటప్పుడు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ తో లాభం ఏమిటి అని ఆయన అన్నారు. బి.ఎస్.పి వ్యవస్థాపకులు కాన్షీరాం చెప్పినట్లు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వము యూపిఎస్సీ పరీక్షలు నిర్వంచకుండా రాజ్యంగ విరుద్ధం గా దొడ్డి దారిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త లకు మాత్రమె ఐఏఎస్ స్థాయి నియామకాలు చేశారు అని ఆయన అన్నారు. 2020 లో ఇదే సుప్రీం కోర్టు ధర్మాసనం ఐదుగురు న్యాయ నిపుణుల తో కూడిన బెంచ్ ఎస్సీ వర్గీకరణ అసాధ్యం అని చెప్పగా ఇదే సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యులు ధర్మాసనం ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో ఓసీ లకు 10 శాతం రిజర్వేషను సుప్రీం కోర్టు ద్వారా కాకుండా పార్లమెంటు ద్వారా బిల్లు పెట్టీ వెంటనే అమలు చేయడం ఏమిటి అని, జనాభా దామాషా ప్రకారం మాత్రమె వర్గీకరించి రిజర్వేషన్లు కల్పించాలని ఆయన అన్నారు. చివరగా రాజ్యంగ నిర్మాత డా అంబెడ్కర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి దార ప్రసాద్ రావు, జిల్లా అధ్యక్షులు ఇసంపెల్లి ఉపేందర్, జిల్లా కార్యదర్శి గుగులోత్ నరేష్ నాయక్, నాయకులు గులగట్టు హేమంత్, శ్రీనివాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బి.సి ల కోసం బి.సి న్యాయవాదులు పోరాడాలి

### సూర్యాపేట బార్ లో వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ



సూర్యపేటగౌతమ్ న్యూస్): బి.సి హక్కుల కోసం చట్టం, న్యాయం, రాజ్యాంగం తెలిసిన బి.సి న్యాయవాదులు పోరాడాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అన్నారు. బి.సి హక్కుల సాధన ఉద్యమంలో బి.సి న్యాయవాదులను భాగస్వాములను చేయడం కోసం ఈ నెల 25 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బి.సి న్యాయవాదుల సదస్సును పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యపేట బార్ అసోసియేషన్ లో బార్ ప్రధానకార్యదర్శి డి మల్లయ్య అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా 60 శాతం పైగా జనాభా కలిగిన బి.సి ప్రజలను ఇంకా మనుషులుగా గుర్తించడం లేదని, జనగణన కోసం 70 ఏండ్లుగా ఎన్ని పోరాటాలు చేసినా నేటికీ బి.సి జనాభా లెక్కలు చేయడం లేదని, జనాభా లెక్కలు చేయకుండా బి.సి లకు రిజర్వేషన్లు పెంచి కోర్టులల్లో వీగిపోయేలా చేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ కాలంలో జరిగిన జనగణన తర్వాత ఇప్పటికీ జనగణన జరగలేదని, కుల జనగణన, చట్టసభల్లో బి.సి వాటా సాధన ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరముందని ఆయన అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో కుల జనగణన - ఒబిసి ల అభివృద్ధి, జనాభా దామాషా ప్రకారం అవకాశాలు - సామాజిక న్యాయం, మహిళా కోటాలో బి.సి మహిళా వాటా, బి.సి ఓటర్ల బానిసత్వం - పాలక వర్గాల ధోరణి అనే నాలుగు అంశాలపై ప్రముఖులైన బి.సి కమీషన్ చైర్మన్ వకులాబరణం కృష్ణ మోహన్, కర్ణాటక హై కోర్టు న్యాయవాది ఎస్ బాలన్, పూనే న్యాయవాది వాసంతి నల్వడా, ప్రొఫెసర్ సింహాద్రి, మధ్యప్రదేశ్ న్యాయవాది వినాయక్ ప్రసాద్ లాంటి వారు ఈ సదస్సులో బి.సి ల స్థితిగతులు, భవిషత్ ఉద్యమం పట్ల ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యపేట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి మల్లయ్య మాట్లాడుతూ దేశంలో దోపిడీకి గురవుతున్న మెజార్టీ సమాజం ఐక్యతతో ముందుకు సాగినప్పుడే హక్కుల సాధించవచ్చని ఆ దిశగా ఐ ఎల్ పి ఎ చేస్తున్న కృషి చాలా గొప్పదని అన్నారు. ఈ నెల 25 న హైదరాబాద్ లో జరుగు ఒబిసి న్యాయవాద సదస్సులో న్యాయవాదులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది హస్సేన్ మాట్లాడుతూ బహుజన సమాజంలో మెజార్టీ ప్రజలైన బి.సి హక్కుల కోసం ఎన్ని పోరాటాలు జరిగినా, ఎన్ని నివేదికలు సమర్పించినా, ప్రధాన రంగాలైన న్యాయ వ్యవస్థ, రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లో నేటికీ బి.సి లకు అన్యాయం జరుగుతుందని అన్నారు. సామాజిక న్యాయ సమరంలో న్యాయవాదులు ముందుండాలని, బి.సి సమాజం ఐక్యతగా సాగి చట్టసభల్లో, న్యాయ వ్యవస్థలో వారి వాటా వారు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు మాధవ కృష్ణ, పూస మల్లేష్, భిక్షమయ్య, సూర్యాపేట న్యాయవాదులు టి హాసేన్, రేగటి శంకరయ్య, వి సత్యనారాయణ పిళ్ళై, కాకి రాంరెడ్డి, కొంపెల్లి లింగయ్య, కోక రంజిత్ కుమార్, బి అనిల్, ఎల్ సుభాషిణి, చందన, అశోక్, అనిల్ కుమార్, సుధాకర్, పరమేష్, బాగాల నరసింహ, బి వెంకట్ రత్నం, ఎ వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జ్ఞానాన్ని అందించేది ఉపాధ్యాయులే

### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




కొత్తగూడెంగౌతమ్ న్యూస్): విద్యార్థులకు కావలసిన జ్ఞానాన్ని అందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను తయారుచేసి వారికి మంచి భవిష్యత్తును అందించడంలో ఉపాధ్యాయులకు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. జిల్లాలో ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో నిర్వహించనున్న శిక్షణా తరగతులను బుధవారం ఆయన ప్రారంభిస్తూ ముందుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన అనంతరం మాట్లాడారు. ఇప్పటివరకు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన సామర్థ్యాలు అందించడంలో విశేష కృషి చేశారని ప్రస్తుతం పదోన్నతి ద్వారా ఉన్నత పాఠశాలకు వెళ్లడం వల్ల అక్కడ పరిస్థితులు పిల్లలు బోధన విధానాలు పరీక్ష విధానాలు వేరుగా ఉంటాయి కాబట్టి ఈ శిక్షణ ఎంత ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలుపరచడం ద్వారా మంచి భవిష్యత్తు పునాదిక నిలుస్తుందన్నారు. కేవలం ఈ శిక్షణలోనే కాకుండా సీనియర్ ఉపాధ్యాయుల నుండి నిరంతరం విషయాలను తెలుసుకొని నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ జిల్లాలో 680 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పదోన్నతి పొందినట్లు తెలిపారు. మొదటి విడతలో 130 మంది ఇంగ్లీష్ ఫిజిక్స్ సోషల్ సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు శిక్షణ అందిస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకొని సందేహాలు అన్నిటిని నివృత్తి చేసుకొని పాఠశాలలో నాణ్యమైన బోధన అందించాలని నూతన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమానికి శిక్షణా సమన్వయకర్తగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగ రాజశేఖర్ వ్యవహరించగా పదోన్నతి పొందిన 130 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు 15 మంది డిఆర్పీలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం నకు ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి

## ఏసీపీ కిరణ్ కుమార్ ల ను ఆహ్వానించిన రమేష్ గౌడ్

నర్సంపేటగౌతమ్ న్యూస్): నర్సంపేట పట్టణం లోని పాపన్న సెంటర్ లో బహుజన వీరుడు, స్వయం పరిపాలకుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి కార్యక్రమం ఈ నెల 25 ఆదివారం రోజు న ఘనంగా నిర్వహించనున్నారు. ఈ జయంతి కార్యక్రమం నకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



మాధవరెడ్డి, ఏసీపీ ఎల్. కిరణ్ కుమార్ ల ను బుధవారం ఆహ్వానించినట్లు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల



రమేష్ గౌడ్ తె లిపారు.ఈ వేడుకను పురస్కరించుకొని సర్వాపురం రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నుండి ప్రారంభమై, ఆర్డీఓ ఆఫీస్ మీదుగా ఎమ్మెల్యే క్యాంపు (ఆర్%ఉ%బి ) కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు బహుజన సోదరులతో (గౌడ ) బైక్ ర్యాలీ పాపన్న గౌడ్ విగ్రహం వరకు జరుగుతుందన్నారు.ర్యాలీ అనంతరం పాపన్న గౌడ్ విగ్రహం వద్ద 11 గంటలకు సమావేశంనిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు.డివిజన్ లోని అన్ని మండలాల పరిధిలోని ప్రతి గ్రామం నుండి మన సోదరులు సకాలంలో హాజరై పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ జయంతి కార్యక్రమం నకు మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, సెక్రటరీ జనరల్ రగుల సిద్ది రాములు గౌడ్ హాజరవుతున్నారని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, శీలం వీరన్న గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బోడిగే మల్లేశం గౌడ్, కొండి రాము గౌడ్,ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శివంపేటలోని నూతన గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

శివంపేట్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా





నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** మండల కేంద్రమైన శివంపేటలో బాసంపల్లి వెంకటేష్ గౌడ్ నూతన గృహప్రవేశానికి హాజరైన నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాజిరెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మండల సీనియర్ నాయకులు పి నవీన్ గుప్తా గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్ తదితరులు పాల్గొన్నారు కాంగ్రెస్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా గారి ఇంటికి తేనేటి విందుకు హాజరైన మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుఆంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గణేష్ డి కృష్ణ అరుణ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆదేశాలతో పట్టణంలో ఉన్న పానీపూరి బండ్లపై దాడులు





మెట్ పల్లి**(గౌతమ్ న్యూస్):** మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆదేశాలతో పట్టణంలో ఉన్న పానీపూరి బండ్లపై దాడులు నిర్వహించి నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని జరిమానా 5000 విధించడం అయినది కమిషనర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని తెలిపినారు పానీ పూరి మాస్టర్ హ్యాండ్ చేతులకు గ్లౌజులు తలకు టోపీ మాస్క్ తప్పకుండా ధరించి ఉండాలి ప్లాస్టిక్ కవర్ వాడవద్దు మినరల్ వాటర్ వాడాలని తెలిపినారు నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే అపరిశుభ్రంగా ఉన్నచో రోజువారి దాడులు నిర్వహించి జరిమానా విధించబడునని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాంనాయక్ అశోక్ పాల్గొన్నారు

## చైతన్యవంతమైన పోరాటాలతోనే మెరుగైన ఫలితాలు.

కమ్యూనిస్టు శ్రేణులు పౌరసమాజంలో మమేకం కావాలి.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు చైతన్యవంతమైన పోరాటాలు నిర్వహిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని, నాయకులకు, కార్యకర్తలకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. బాబు క్యాంపు ఏరియాలోని సిపిఐ కార్యాలయం 'రజబ్ అలి భవన్'లో బుధవారం జరిగిన కొత్తగూడెం పట్టణ స్థాయి కౌన్సిల్ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు, ముఖ్యనాయకుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలకు సేవ చేసేందుకు, కష్టాల్లో ఉన్న పేదలకు, కార్మికులకు, కర్షకులకు అండగా నిలబడేందుకు కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, అలాంటి పార్టీలో కొనసాగుతూ ప్రజలకు సేవచేయడం భాద్యతగా స్వీకరించాలని అన్నారు. ప్రతి కార్యకర్త పౌరసమాజంలో మమేకం కావాలని అన్నారు. పార్టీని మరింత విస్తరించే దిశగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో కొత్తగూడెం పట్టణంతోపాటు నియోజకవర్గ అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయని, కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలో పేదలకు పక్కా గృహాలు మంజూరి ప్రక్రియ ప్రారంభం అవుతుందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహవసతి కల్పించయేందుకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని, జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణాన్ని ఎమ్మెల్యే కూనంనేని నాయకత్వంలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కందుల భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాతంగి లింగయ్య, రమణమూర్తి, ఎస్ కె ఫహీమ్, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పిడుగు శ్రీనివాస్, బత్తుల సురేష్, పి సత్యనారాయణాచారి, దుర్గ, నర్సింహా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం



ఏటూరునాగారం(మంగపేట)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: మంగపేట లో ఉద్యమకారుల ముఖ్య సమావేశం మంగపేటలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉద్యమకారుల సమావేష్యాం ఏర్పాటు చేయనైనది . ఉద్యమకారుల స్థితిగతులపై చర్చించి అదేవిధంగా అతి త్వరలో ఉద్యమకారుల చైతన్య యాత్ర ఉంది కనుక రాజపేట నుండి మన జిల్లా కేంద్రం ములుగు వరకు చైతన్య యాత్ర ఉంది ఆ విషయంపై చర్చించుకుని ఉద్యమకారుల ఐక్యతను చాటే విధంగా ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రవేశపెట్టినఆరు గ్యారంటీలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీని సత్వరమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ స్వరాష్ట్ర సాధనలో జీవితాలనే త్యాగం చేశామని త్యాగాలు ఒకరివి భోగాలు ఇంకొకరివి అన్నట్టుగా ఉంది రాజకీయ నాయకుల తీరు ఇకనైనా ఉద్యమకారులకు న్యాయం జరగాలని కోరుచున్నాము భవిష్యత్ కార్యాచరణ పై చర్చలు కొనసాగాయి ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంగపేట మండల అధ్యక్షులు గాదే శ్రీనివాసచారి ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు కుంట ఏడుకొండలు సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్ చిన్న పెల్లి వెంకన్న గూడా వాసు దేవమూర్తి గుడిసేవ నాగేశ్వరరావు యాదెండ్ల రాజయ్య యాదవ్ ఈదునూరి రవీందర్ ఎస్కే అఫ్జల్ లోడింగ్ లింగయ్య కొమరగిరి కేశవరావు కొండ గొర్ల రాంబాబు లోడీ కృష్ణ గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు చేయూతనివ్వడం మనందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



ఏటూరునాగారం(ములుగు)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: 22న వస్రా, 23 న ఏటూరునాగారంల లో నిర్వహించేశిబిరాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి. దివ్యాంగులకుచేయూతనివ్వడం మనందరి బాధ్యత అని, 22న పస్రా,23ఏటూరునాగారంల లో నిర్వహించేశిబిరాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలనీ, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. బుదవారం ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ఆలీంకో హైదరాబాదువారిసహకారంతోఏర్పాటు చేసిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర



టి.ఎస్. ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరై మాట్లాడుతూ ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట ప్రాంతాలకు చెందిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుట కొరకు అవసరమైనటువంటి సహాయ ఉపకరణాలను గుర్తించేటకై శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దివ్యాంగులు దూర ప్రాంతాల నుండి రావడం వారికి ఇబ్బంది అవుతుందని వారి సౌకర్యార్థమై రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా జిల్లాలో ప్రత్యేకంగా మూడు క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, ములుగు,పస్రా,ఏటూరునాగారం ప్రాంతాలలో ఏర్పాటు చేయడంజరిగిందని, ఇట్టిశిబిరాలనుఉపయోగించుకొని దివ్యాంగులు అందరూ హాజరైవారికిఅవసరమైనటువంటి సహాయ ఉపకరణాలను పొందాలని తెలిపారు. దివ్యాంగులకు సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందరూ అధికారులు బాధ్యతగా తీసుకొని దివ్యాంగులకుఅవసరమైనటువంటి పరికరాలను గుర్తించి ఆలెంకో సంస్థ ద్వారా వారికి అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరం ద్వారా వివిధ రకాలైన దివ్యాంగులకు వారికి అవసరమైనటువంటి పలురకాల సహాయ ఉపకరణాలను గుర్తించడం జరుగుతుందని, ఇట్టి గుర్తించిన సహాయ ఉపకరణాలను అలింకో



హైదరాబాద్ వారి సహకారంతోలబ్ధిదారులందరికీ మరొక శిబిరం ద్వారా అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి వివిధ గ్రామాల నుండి దివ్యాంగులను తీసుకొని వచ్చినటువంటి మహిళా అభివృద్ధి శాఖ అధికారులు, సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్లను మరియు డిఆర్డిఏ శాఖ నుండి అధికారులందరినీ కలెక్టర్ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనిన మాట్లాడుతూ ఈ శిబిరానికి ములుగు వెంకటాపూర్ గోవిందరావుపేట మండలాల నుండి దివ్యాంగులను సమీకరించడానికి సహకరించినటువంటి అధికారులకు దివ్యాంగుల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలీంకో సంస్థ ప్రతినిధి ఆశిష్ మాట్లాడుతూ దివ్యాంగులు 40 శాతం దివంగత్వం పైబడినటువంటి వారికి మరియు 80% దివ్యాంగత్వం పైబడినటువంటి వారికి ఇలా ప్రత్యేకంగా గుర్తించి వారి వారి అవసరాలను బట్టి వారికి రకరకాల సహాయ ఉపకరణాలను నిర్ణయించి అందివ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఈరోజు శిబిరానికి హాజరు కానటువంటి దివ్యాంగులు గురువారం పస్రా లో, శుక్రవారం ఏటూరు నాగారంలో జరగబోయే క్యాంపులలో ఈ రోజు హజరు కానీ వారు హాజరై సద్వినియోగం చేసుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సంపత్ రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ప్రియనేస్తం ఫౌండేషన్ పి.నాగరాజు, ములుగు ఎంపీడీవో, ములుగు జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, అలీమ్ కో సంస్థ ప్రతినిధులు, స్థానిక సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది , జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.




ఏటూరునాగారం(ములుగు)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కొరకు ఏర్పాటు చేసిన బృందాలతో కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి.హెచ్. మహేందర్ జి లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్



మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తులు కు డాక్యుమెంట్లు, ఫ్లాట్ ఇమేజెస్, మాస్టర్ ప్లాన్ జత చేసి ఉండాలన్నారు. ఆ స్థలం ప్రభుత్వాన్నిదా, సికం భూమి, ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్నదా అని పరిశీలించాలని సూచించారు. బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లేటప్పుడు గ్రామాల వారీగా, సర్వే నెంబర్ల ప్రకారం వెళ్తే పని సులభం అవుతుందని తెలిపారు. బృందంలోని సభ్యులందరూ లాగిన్ అయ్యే విధంగా చూడాలన్నారు. మీకు కేటాయించిన మండలానికి సంబంధించిన అప్లికేషన్ లు మాత్రమే పరిశీలించాలి అని అన్నారు. బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లే ముందు షెడ్యూల్ తయారు చేసుకోవాలని ఆ షెడ్యూల్ ప్రకారం ఆ దరఖాస్తుదారిది ఏ గ్రామం, ఎప్పుడు వెళ్ళేది తెలుసుకొనిదరఖాస్తుదారులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని అన్నారు. అలా చేయడంవల్ల ఎవరైనా డాక్యుమెంట్లు జత చేయనట్లయితే వారిని అడిగి జత చేయవచ్చన్నారు. తేది.26.8.2020 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసుకొని ఎల్ ఆర్ ఎస్ ఆన్లైన్లో దరకాస్తూ చేసుకొన్న డాకుమెంట్స్ దరఖాస్తుల స్క్రుటిని ప్రక్రియ జరుగుతున్నదని అన్నారు. 4980 ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి, క్షేత్ర స్థాయిలో పరిశీలనకు 19 బృందాలను బృందానికి ముగ్గురు చొప్పున నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చాలా జాగ్రత్తగా చేయాలని, ఎలాంటి పొరపాటు లేకుండా దరఖాస్తులు అప్లోడ్ చేయాలని సూచించారు. పట్టా ఉన్నవారు మాస్టర్ ప్లాన్ లో ఉన్న వారి దరఖాస్తులను సులభంగా నమోదు చేయవచ్చని, ప్రతి టీం ప్రతి రోజూ 35 దరఖాస్తులు సంపూర్ణంగా ఉన్న దరఖాస్తులను అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, డి పి ఓ ఇంచార్జ్ సంపత్ రావు, జిల్లా ఇరిగేషన్ అధికారి అప్పలనాయుడు, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఇరిగేషన్ ఏ ఈ లు, ఆర్ ఐ లు, పంచాయితి సేక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు

# నవజాత శిశువుల అత్యవసర సేవలకు నియోనేటల్ అంబులెన్స్

### స్థానిక ఆసుపత్రుల నుండి మెరుగైన సేవలకై జిల్లా ,ఆ పై ఆసుపత్రులకు ప్రథమ చికిత్సలతో తరలింపు,

### ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివ కుమార్.






ఏటూరునాగారం(ములుగు)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: నియోనేటల్ అంబులెన్సు సర్వీసు భూపాలపల్లి జిల్లాలో గత సంవత్సరం ఆగస్టు నెలలో జిల్లా ఆసుపత్రి మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు/ప్రైమరీ హెల్త్ సెంటర్లు నుండి హాస్పిటల్ నందు సేవలను ప్రారంభించడం జరిగింది, ఈ అంబులెన్సు నందు వరంగల్ జిల్లా మరియు ఇతర పక్క జిల్లా లొ పుట్టిన పిల్లలకు ఏదైనా ఏమర్జెన్సీ (శ్వాస, బరువు తక్కువ, నెలల నిండా కుండా పుట్టిన పిల్లలను ఎంజెమ్, నిల్లోఫౌర్ హాస్పిటల్స్ రెఫర్ చేయడం జరుగుతుంది. ఈ అంబులెన్సు లొ ఆధునికమైన వెంటిలేటర్, ఎయిడ్, సిరంజి పుంపు, ఇన్ ఫుషన్ పంపు సెక్షన్ ఆ ప్సారేటర్, ఆక్సిజన్, మానిటర్, పిల్లలకు ఎంతో అవసరమైన వామర్ సహాయంతో పిల్లలను పెద్ద హాస్పిటల్ కు అందులో పని చేస్తున్న నైపుణ్యం కలిగిన ఏమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ తగిన విదంగా తన హెడ్ ఆఫీసులో వున్నా ఈ ఆర్ సి పి డాక్టర్ సహాయంతో తీసుకెళ్లడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఇందులో 684 ఏమర్జెన్సీ కేసులను ఎంజెమ్, మరియు 50 కేసులకు పైగా నిల్లోఫౌర్ హైదరాబాద్ కి షిఫ్ట్ చేయడం జరిగింది. వీరి సేవలకు ఉమ్మడి వరంగల్ జిల్లా 108, 102,1962, నియోనేటల్ అంబులెన్స్ కార్యనిర్వహణాధికారి పాటి శివకుమార్ ,ములుగు జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ గ్రామ స్థాయి నుండి మండల స్థాయి గర్భిణీ స్త్రీలు,అప్పుడే పుట్టిన నవజాత శిశువుల అత్యవసర ఉచితసేవలకైవినియోగించుకోవాలని తెలియజేశారు.

## ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు సహాయం చేస్తున్న ఏకైక వ్యక్తి ప్రముఖ సంఘ సేవకులు

### శివంపేట తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మూడు బాధిత కుటుంబాలకు 5000 చొప్పున ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులు అందజేత



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** 1.శివంపేట్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో నిర్మల యాదయ్య బావిలో పడి మరణించడంవల్ల ఆ కుటుంబానికి పరామర్శించినా ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 రూపాయలు మరియు ఒక నెల



నిత్యవసర సరుకులు అందజేశాడు 2. అలాగే మన్నే శంకరయ్య అనారోగ్యం బాగా లేక మరణించడం జరిగింది ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి ఆ కుటుంబానికి 5000 వేల రూపాయలు అందజేశాడు 3.మార్కంతశేఖర్ బైక్ పై నుండి పడిపోవడం జరిగింది ఆయన కాలు మరియు చేతులు విరగడం జరిగింది వారిని ఆ కుటుంబానికి పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సుగుణ శ్రీనివాస్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ళ రఘు గౌడ్ సాదు రాములు చింతకాయల మహేష్ తాజా మాజీ వార్డు సభ్యులు అల్లిపూర్ రాజు సాదు చిన్న కృష్ణ చింతకింది గోపాల్ మన్నె శివరాములు నిమ్మల నర్సింలు నర్రా ఎల్లయ్య సాదు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



# రుణమాఫీ పై నేడు ధర్నాకు పిలుపు



నల్లబెల్లి **(గౌతమ్ న్యూస్):** ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు నల్లబెల్లి మండలం లోని శనిగరం క్రాస్ రోడ్డు ఎన్‌హెచ్ 365 దగ్గర ధర్నా కార్యక్రమనికి పిలుపునిచ్చిన నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్. బానోతు సారంగపాణి నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ మండలం లోని శనిగరం క్రాస్ రోడ్డు దగ్గర ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని మండలం లో 35 శాతం మంది రైతన్నలకు కూడా రుణమాఫీ జరగలేదని అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని వెంటనే రైతులు అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలని అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదు అందులో భాగంగానే నేడురాష్ట్రవ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పిలుపు మేరకు, నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి నాయకత్వంలోలి మండలం లో ధర్నా కార్య క్రమం చేపట్టడం జరుగుతుంది. కావున ఇట్టి నిరసన కార్యక్రమా నికి మండలం లోని రుణ మాఫీ కానీ రైతులు పార్టీ లకు అతీతంగా హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేయలాని ఆయన పిలుపునిచ్చారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని, ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని మండల పార్టి అధ్యక్షుడు డిమాండ్ చేశారు. డిసెంబర్ 9లోగా రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఆగస్టు 15 అంటూ మరోసారి మాట తప్పారని కేటీఆర్ మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు పెట్టి రైతులకు రుణమాఫీ అందకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చేందుకే అన్ని మండల కేంద్రలలో ధర్నా కార్యక్రమము నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు బిఆర్ఎస్ మండల పార్టి తరఫున ప్రభుత్వం పైన పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు ద్వితీయ వర్ధంతి!!



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయము నందు. సిపిఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు ద్వితీయ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్ మాట్లాడుతూ విద్యార్థి సంఘం నుండి యువజన రంగంలో. పార్టీగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా. రాష్ట్ర సహాయ కార్యదర్శిగా. పనిచేసి మృతి చెందినటువంటి కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు ఆదర్శప్రాయులని వారు ఎన్నో పోరాటాలకు జిల్లా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచారని. ఈరోజు మనతో లేకపోవడం దురదృష్టకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని యువత వారిని ఆదర్శంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బానోత్ వీరన్న. రవీందర్. సతీష్. శ్యామ్. యువరాజు. సోనీ తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ వ్యాపారస్తులు నవత వెంకటేశ్వరరావు


# వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్న

రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** పాల్వంచ : ప్రముఖ వ్యాపారస్తులు, దివంగత నాదెండ్ల (నవత) వెంకటేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. ఆయన అల్లుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి సుధాకర్ కు కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తూముల సంపత్ రావుకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ విప్లవ జోహార్లు




బయ్యారం **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన స్వర్గీయులైన తూముల వీరయ్య. రంగమ్మ చిన్న కుమారుడైన సంపత్ రావు గత రెండు సంవత్సరాల నుండి గుండె జబ్బుతో బాధపడుతూ 19వ తారీఖున మృతి చెందడం అత్యంత బాధాకరం. కామ్రేడ్ తూములసంపత్ రావుకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీపార్టీ తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేసిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వెంకట్రాంపురం గ్రామ కమిటీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జిల్లా స్థాయి బాస్కెట్బాల్ అండర్ 16 లో మెరిసిన బాలికలు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ శంకర్ నాయక్



మానుకోట జిల్లా ప్రతినిధి**(గౌతమ్ న్యూస్):** తేదీ 18.08.2024 నాడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల బాస్కెట్బాల్ క్రీడా మైదానంలో జరిగినటువంటి జిల్లా స్థాయి బాస్కెట్బాల్ అండర్ 16 విభాగంలో బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో జెడ్పిహెచ్ఎస్, చింతపల్లి పాఠశాల నుంచి వి మహేశ్వరి, శ్వేత, దీపిక పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది.24, 25 ఆగష్టు 2024 ఈ తారీకులలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో మహబూబ్నగర్లో పాల్గొనడం జరుగుతుంది. వీరిని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చింతపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ శంకర్ నాయక్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రమణ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

# సేవాలాల్ సేన వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేష్ నియామకం



తాండూర్**(గౌతమ్ న్యూస్):** పెద్దేముల్ మండలంకు చెందిన సీనియర్ నాయకులు సురేష్ ను గిరిజన సంఘం అయినా సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి గా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్ నియమించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతు తనపై నమ్మకంతో ఇస్తున్న ఈ పదవికీ న్యాయం చేస్తానని, జాతి ఐక్యతకు కృతనిశ్చయంతో పని చేస్తానన్నారు. త్వరలో నియోజకవర్గం, మండలం, గ్రామకమిటీలు వేస్తామని అన్నారు.

# లేడీ డాక్టర్ హత్యను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ




మానుకోట జిల్లా ప్రతినిధి**(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లాలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో కోర్టు సెంటర్ నుండి నెహ్రూ సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమంలో జిల్లా నాయకులు కామ్రేడ్ హలావత్ లింగన్న మాట్లాడుతూ ఆర్.జి కార్ మెడికల్ కాలేజీ (పశ్చిమబెంగాల్)లో దారుణమైన సామూహిక అత్యాచారం, లేడీ డాక్టర్ హత్యపై జ్యూడిషియల్ ఎంక్వైరీ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో నిర్వహించాలి. ఆగస్టు 9వ తేదీ తెల్లవారుజామున 3 గంటల నుంచి 5 గంటల మధ్య యువ వైద్యురాలిపై దారుణంగా సామూహిక అత్యాచారం చేసి హత్య చేశారు. ఆమె రెస్పిరేటరీ డిపార్ట్మెంట్లో నైట్ డ్యూటీ చేస్తూ హాస్పిటల్ ఆవరణలోని సెమినార్ రూమ్లో ఉంది. ఆమెపై జరిగిన దారుణమైన దాడికి సంబంధించిన విషయాలు పోస్టుమార్టంలో బయటపడ్డాయి. ఆమె ముఖం గోడకు వేసి కొట్టారు. ఆమె గొంతు నులిమి చంపారు. ఆమె థైరాయిడ్ మృదులాస్థి విరిగిపోయింది. అద్దాలు పగిలిపోవడంతో ఆమె కంటికి గాయమైంది. ఆమె ప్రైవేట్ భాగాలను, జననేంద్రియాలను ఛిద్రం చేసిన గాయాలు ఉన్నాయి. ఆమె శరీరంలో 150 ఎంఎల్ వీర్యం ఉన్నట్లు గుర్తించారు. పోస్టుమార్టం నివేదిక ఒకరి వల్ల జరిగిన విషయం కాదని తెలియచేస్తున్నప్పటికీ కోల్కతా పోలీసులు ఒక వ్యక్తిని మాత్రమే బాధ్యుడిని చేశారు. వాస్తవ విషయాలను బయటకు రాకుండా చేస్తున్నారు. ఈ ఘటనపై ఆందోళనతో షాక్కు గురయ్యారు. దీనికి బాధ్యత వహిస్తూ ప్రిన్సిపల్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అతను రాజీనామా చేసి, వెంటనే మరింత ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రి- కలకత్తా మెడికల్ కాలేజీకి చీఫ్ గా నియమించబడ్డాడు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తుందా! లేదా ఇతర విషయాలు ఏమైనా దాగి ఉన్నాయా! హైకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా వ్యవహరించేదే సీబీఐ. నేరం జరిగిన ప్రదేశంలో సాక్ష్యంలో కొంత భాగం ఇప్పటికే ఖచ్చితంగా నాశనం చేయబడింది. దానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ సమాధానం చెప్పాలి. వశ్చిమబెంగాల్ లోని జూనియర్ డాక్టర్ల దృఢమైన శాంతియుత సామూహిక పోరాటం అఖిల భారత జూనియర్ డాక్టర్ల సమ్మెగా మారింది. బెంగాల్లో కాల్ ఫర్ జస్టిస్ ప్రజా ఉద్యమంగా రూపొందింది. వీధుల్లోకి మహిళలు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఆర్జీకార్ వైద్యుల ధర్నాపై గూండాలు దాడి చేసి, ఎమర్జెన్సీని బద్దలు కొట్టి, రోగులను, వైద్యులను, నర్సులను కొట్టారు. ఈ గుంపును పోలీసులు నియంత్రించలేక పోయారని రాష్ట్ర ప్రభుత్వం నమ్మ పలుకుతుంది. ఇంత పెద్ద ఎత్తున జరిగిన సంఘటన పైన గుమి కూడుతున్నటువంటి జనంలో సంఘవిద్రోహ శక్తులు కూడా చేరుతాయని వారికి తెలియదా? ఈ పోరాటంలో ఉన్న వైద్యులు తమ వీరోచిత సహోద్యోగికి అభయ అని పేరు పెట్టారు. ఆమెకు న్యాయం జరగాలి. ఆమె కొన్ని సంఘవిద్రోహ చర్యలకు సంబంధించిన రాకెట్ను బయటపెట్టింది, సాక్ష్యాలను రికార్డ్ చేయడానికి ఆమె చేసిన ప్రయత్నాలు చేయడం వల్లనే బలైందనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అన్ని వాస్తవాలను వెలికి తీయాలి. దోషులందరినీ శిక్షించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల మధ్య ఉన్న వైరుధ్యం వాస్తవాలను బయటకు తీయదు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే కాలపరిమితితో కూడిన న్యాయ విచారణ చేపట్టాలి. తద్వారా దోషులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వీరోచిత డాక్టర్ అభయకు న్యాయం చేయాలని డిమాండ్తో పెద్ద సంఖ్యలో ఎ దేశంలో మహిళలంతా వీధులేక వచ్చి ఆందోళనలో పాల్గొనాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న, జిల్లా నాయకులు కామ్రేడ్ హలావత్ లింగన్న, పిఓడబ్ల్యు నాయకురాలు మంద పద్మ, సామ రజిత, డివిజన్ నాయకులు సామ పాపయ్య, తెలబోయిన లక్ష్మయ్య, పర్వత కోటేష్, ఎండి జబ్బర్, మునితా, కల్పన, కుక్కముడి యాకన్న, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

# భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన యోధుడు చేపూరి రంగయ్య

## న్యూడెమోక్రసీ నేతలు ఆవునూరి మధు, గౌని ఐలయ్య, బండారి ఐలయ్య



బయ్యారం,**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఆదివాసి గిరిజన పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం విరామమెరగకుండా పోరాడిన యోధుడు కామ్రేడ్ చేపూరి రంగన్న అని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, గౌని



ఐలయ్యలు పేర్కొన్నారు. బుదవారం బయ్యారం మండలం కారుకొండలో చేపూరి రంగన్న స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని ఆవునూరి మధు ఆవిష్కరణ చేయగా,స్థూపం ముందు సీనియర్ పార్టీ నాయకులు మోకాళ్ళ వీరస్వామి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి




మోకాళ్ళ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో వారు ప్రసంగిస్తూ నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుండి నేటి గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల వరకు పీడిత ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టు విప్లవకారులు వెలకట్టలేని త్యాగాలు చేశారని,కమ్యూనిస్టు ఉద్యమమంటేనే త్యాగాలకు మారుపేరని కొనియాడారు. ఎమర్జెన్సీ కాలం నుండి నాలుగున్నర దశాబ్దాల పాటు బయ్యారం ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు విప్లవకారులకు రంగన్న వెన్నుదన్నుగా నిలిచాడని, పోడు భూముల సాధన, తునికాకు రేట్ల పెరుగుదల, వ్యవసాయ కూలీ రేట్ల పెరుగుదలతో పాటు ఆదివాసి, గిరిజన ప్రజలపై జరుగుతున్న అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా రంగన్న రాజీలేని పోరాటాలు నిర్వహించాడని ఆ క్రమంలో అనేక నిర్బంధాలకు, దాడులకు గురయ్యాడని వారన్నారు. ఏజెన్సీలో ఆదివాసి గిరిజనుల జీవితాల్లో ఎంతో కొంత మార్పు వచ్చిందంటే అది చేపూరి రంగన్నలాంటి వేలాదిమంది విప్లవకారుల నాయకత్వంలో జరిగిన పోరాటాల ఫలితమేనని అన్నారు. పీడిత ప్రజల జీవితాలతో మమేకమై రాజ్యంతో రాజీ లేకుండా పోరాడిన విప్లవకారుల త్యాగాల చరిత్రను ఎవరూ చెరిపి వేయలేరని వారు అన్నారు. కంబాలపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీకి మూడుసార్లు ఉప సర్పంచ్ గా పనిచేసిన చేపూరి రంగన్న ఏజెన్సీ ప్రజల తలలో నాలుకలా మెలిగాడని, దాడులు, నిర్బంధాలు, గృహ దహనాల లాంటి చర్యలు ఎన్ని ఎదురైనా ఆయన విప్లవోద్యమ మార్గం నుంచి వైదొలగలేదని అన్నారు. మతోన్మాదం జడలు విప్పుతూ హిందుత్వ ఫాసిజం వెర్రి తలలు వేస్తున్న స్థితిలో కామ్రేడ్ రంగన్న లాంటి వాళ్లు చూపిన పోరాట మార్గంలో ప్రజలు ముందుకు సాగాలని, అప్పుడే పాసిస్టు శక్తులను ఓడించగలుగుతామని వారు అన్నారు. జండాలతో నిమిత్తం లేకుండా పాలక పార్టీలన్నీ ఆదివాసి గిరిజనులకు అన్యాయం చేస్తున్నాయని, సీతారామ ప్రాజెక్టు



నీటి విషయంలో ఆదివాసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని వారన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం అసమాన త్యాగాలు చేసిన కమ్యూనిస్టు విప్లవ యోధులు చూపిన బాటలో సమసమాజ స్థాపనకై పోరాడడమే చేపూరి రంగన్నకు అర్పించే ఘనమైన నివాళి అని మధు, ఐలయ్యలు పేర్కొన్నారు. అనంతరం న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు బండారి ఐలయ్య, జడ సీతారామయ్య, సత్యనారాయణ ఊకే పద్మ, భానోత్ నరసింహా, మేకపోతుల నాగేశ్వరరావు, పూనెం లింగన్న, పాయం సమ్మయ్య, మాదంశెట్టి నాగేశ్వరరావు,చేపూరి సమ్మక్క తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు రామగిరి బిక్షం, గంగారపుబిక్షపతి,తొగరు కొమరయ్య,బట్టుచైతన్య,బోనగిరి మధు,యడ్ల మల్లయ్య, కుక్కమూడి జనార్ధన్, పూనెం వెంకటేశ్వర్లు, భూక్య రాము, చందనబోయిన ఉపేందర్,బానోత్ శోభన్ తదితరులు పాల్గొన్నారు..

# మండలంలో బెల్ట్ షాపుల దందాకు అడ్డుకట్ట వేసేదెవ్వరు...

**వైన్స్ రాత్రి 9గంటలకు బంద్ అట...**
**అర్ధరాత్రి వరకు బెల్ట్ శాపుల నిర్వహణకు అనుమతులట..! ఇచ్చింది ఎవరు...?**
**ప్రభుత్వమా...? ఆబ్కారీ శాఖ నా..? లేక స్థానిక డిపార్ట్మెంటా...?**
**మధ్యం మత్తులో యువత చిత్తు. నడి రోడ్లపై రోజుకో హంగామా...**
**బెల్ట్, వైన్ షాపుల యజమానుల కుమ్మక్కు.**
**ఇష్టారీతి ధరలతో మద్యం విక్రయాలు -**
**అబ్కారీ శాఖ అధికారుల కనుసన్నల్లోనే దోపిడి**



బయ్యారం,**(గౌతమ్ న్యూస్):** బెల్ట్ షాపుల దందాకు హద్దూ అదుపు లేకుండా పోయింది... మద్యం వ్యాపారులంతా కుమ్మక్కై దొంగలు దొంగలు పంచుకున్నట్లు ఎమ్మార్పీ ధరలకు కాకుండా ఇష్టారీతిగా తమ జేబులు గుల్ల చేస్తున్నారంటూ మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు.. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వదిలేయడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి ప్రజల మత్తును, బలహీనతలను ఆసరా చేసుకుని పెద్ద ఎత్తున మద్యం విక్రయాలు చేసి



కలిసొచ్చే ఆదాయం పైనే పాలకులు దృష్టి పెడుతున్నారని ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని పలు విమర్శలు వెల్లువెత్తుతున్న బయ్యారం మండలంలో బెల్ట్ షాపుల దందాపై తాజాగా అందిస్తున్న ప్రత్యేక కథనం.. మద్యం షాపులు ఎమ్మార్పీ ధరలకే మధ్యాన్ని విక్రయించాలనే అబ్కారీ శాఖ ఆదేశాలు కేవలం ప్రకటనలకే పరిమితమేనట్లు స్పష్టంగా కనిపిస్తోంది మద్యం షాపుల యాజమాన్యం గ్రామాల్లో ఆయా బెల్ట్ షాపుల ద్వారా మధ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ తమ జేబులు ఖాళీ చేస్తున్నారంటూ మద్యం ప్రియులు పేర్కొంటున్నారు. ఒక్కో మద్యం బాటిల్ పై 20 నుండి 30 రూపాయలు ఆదనంగా వసూలు చేస్తున్నారని మద్యం ప్రియులు గగ్గోలు పెడుతున్నారు. బయ్యారం మండల పరిధిలో మద్యం విక్రయాలు కొనసాగించుటకు మూడు మద్యం షాపులకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఆయా మద్యం దుకాణాల ద్వారా మధ్యాన్ని ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలనే నిబంధన ఉన్నా అటువంటి నిబంధనలను తుంగలో తొక్కిన మద్యం షాపుల యజమానులు గ్రామాల్లోని బెల్ట్ షాపుల యజమానులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చున్నారు. మండలంలో 64 పైచిలుకు గ్రామాలు ఉండగా ఒక్కో గ్రామంలో ఐదు నుండి పది, పదిహేను వరకు, మొత్తంగా వందల సంఖ్యలో వెలిసిన బెల్ట్ షాపుల ద్వారా మద్యాన్ని సరఫరా చేయడం, వారి నుండి మద్యం ప్రియులకు ఒక్కో మద్యం బాటిల్కు 20 నుండి 30 రూపాయల వరకు రేటు పెంచి అధిక ధరకు మమధ్యాన్ని విక్రయంచేయడంతో మందుబాబుల జేబు గుల్ల చేస్తున్నారు. ఇంత యదేచ్ఛగా మద్యం దుకాణదారల నుండి బెల్ట్ షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తున్నా కూడా సంబంధిత అబ్కారీ శాఖ అధికారులు కేవలం ప్రకటనల వరికే పరిమితమై కనీసం గ్రామాల్లో నెలకొన్న బెల్ట్ షాపుల దందాపై నామమాత్రుపు దాడులు కూడా చేయకపోవడం పై విమర్శలు వెలివెత్తుతున్నాయి. కూలివాడి బలహీనతను సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పొద్దంతా కష్టపడి పని చేసే కూలీ జనంలో కొంతమంది. సాయంత్రానికి ఎంతో కొంత మద్యం సేవించటానికి అలవాటు పడి ఉన్నారు. వారికి గల ఆ బలహీనత వల్ల అనేక పేదల కూలీల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్న సత్యం అందరికీ కళ్ళ ఎదుటే కనిపిస్తుంది. కాగా ఆయా కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నప్పటికీ కొంతమంది స్వార్థ మద్యం వ్యాపారులు ఆ బక్క చిక్కినోళ్ల బలహీనతపై కోట్లాది రూపాయలు అదనపు వనరులుగా వసూలు చేసి జేబులు నింపుకుంటున్నారు. వారిని అలవాటు నుండి మాన్పించడం కష్టం కావచ్చు కానీ ఈ ఎమ్మార్పీ ధరలకైనా కనీసం వారికి అందించి సీసాకు 20 లేదా 30 రూపాయలు మేర అదనపు భారం పడకుండా వారిని ఆదుకోవాల్సిన సర్కారు లేదా అబ్కారి శాఖ అధికారులు ఆ వైపు ఒక్క అడుగు కూడా వేయకపోవడం దుర్మార్గమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.అదనపు ధరలను కట్టడి చేయకపోగా ఆ బలహినుల బలహీనతనే సొమ్ము చేసుకుని రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు నిర్వహించి తద్వారా ఆదాయం పొందడం పైనే ప్రభుత్వం దృష్టి సారిస్తుంది తప్ప ప్రజల ఆరోగ్యాన్ని బాగు చేసే దానిపై దృష్టి పెట్టడం లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అక్రమ పద్ధతిలో బెల్ట్ షాపులు ద్వారా జరుగుతున్న అక్రమ దోపిడీని అడ్డుకోవాలని గ్రామీణ పేదల ఆరోగ్యాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## రాఖీ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ రికార్డులు..!




హైదరాబాద్, : రాఖీ ఆపరేషన్స్, మెరుగైన పనితీరుపై తమ క్షేత్రస్థాయి అధికారులతో రాఖీ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ రికార్డులు..! యాజమాన్యం ప్రత్యేకంగా సమావేశమైంది. హైదరాబాద్ బస్ భవన్ నుంచి వర్చ్వల్‌గా బుధవారం జరిగిన ఈ సమావేశంలో ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ పాల్గొన్నారు. రాఖీ పండుగ ఆపరేషన్స్‌లో సిబ్బంది పనితీరు, అనుభవాలతో పాటు భవిష్యత్‌లో తీసుకోవాల్సిన చర్యల గురించి ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. క్షేత్రస్థాయి అధికారుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ సందర్భంగా సంస్థలోని ప్రతి ఒక్కరూ అద్బుతంగా పనిచేశారని కొనియాడారు. భారీ వర్షాల్లోనూ నిబద్దత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారని ప్రశంసించారు. ఈ నెల 18, 19, 20 తేదిల్లో రికార్డుస్థాయిలో 1.74 కోట్ల మందిని క్షేమంగా గమ్యస్థానాలకు సంస్థ చేరవేసిందని తెలిపారు. వరుసగా మూడు రోజులు సంస్థలో 100 శాతానికి పైగా ఆక్యూపెన్సీ రేషియో నమోదైందని వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాఖీ ఒక్క రోజే 63 లక్షల మంది తమ బస్సుల్లో రాకపోకలు సాగించారని గుర్తు చేశారు. మూడు రోజుల్లో 1.07 కోట్ల కిలోమీటర్ల మేర ఆర్టీసీ బస్సులు తిరిగాయని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీ పౌర్ణమి నాడు 21 డిపోలు 100 శాతానికి పైగా ఆక్యూపెన్సీ రేషియో నమోదు చేయగా.. ఈ సారి 97 డిపోలు ఆ మైలురాయిని దాటాయని తెలిపారు. ఈ రాఖీ పండుగ టీజీఎస్ఆర్టీసీ రికార్డులన్నింటినీ తిరగరాసిందని తెలిపారు.

## మహారాష్ట్ర,హర్యానా ఎన్నికల వసూళ్లకే 'హైడ్రా'మా



హైదరాబాద్: కవిత బెయిల్ కోసం వాదించడం వల్లే కేసీఆర్ సూచన మేరకు అభిషేక్‌సింఘ్వీని కాంగ్రెస్ రాజ్యసభకు పంపుతోందని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. బుధవారం(ఆగస్టు21) బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. 'రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పది మంది కెసిఆర్ ను కలిసిన మాట వాస్తవం. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి నిర్ణయించిన వ్యక్తి ఉమ్మడి రాజ్యసభ అభ్యర్థిగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం కావడం తథ్యం. బీజేపీని బద్నాం చేయడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కుటుంబ పార్టీలే. రెండు పార్టీలు అవినీతి పార్టీలు. బీజేపీపై తప్పుడు ప్రచారం చేసే హక్కు వాటికి లేదు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేక దృష్టి మళ్ళించే ప్రయత్నం చేస్తున్నారు. విగ్రహాల చర్చ అనవసరం. సచివాలయం ముందు వాజ్‌పేయి విగ్రహం పెట్టాలని మాకు ఉంది. హైడ్రా పెద్ద అసాముల దగ్గరకు వెళ్ళడం లేదు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల ఖర్చుకు డబ్బులు కావాలి.. అందుకే ఈ కూల్చివేతలు'అని బండిసంజయ్ అన్నారు.

## జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు.. 'హైడ్రా'కు హైకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్: జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేత కేసులో హైదరాబాద్ డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ అసెట్ ప్రొటెక్షన్ (హైడ్రా)కు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేయకుండా హైడ్రాను ఆదేశించాలంటూ వేసిన పిటిషన్‌ను బుధవారం(ఆగస్టు21) హైకోర్టు విచారించింది. ఫామ్‌హౌజ్ కూల్చివేతలో నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని హైడ్రాను కోర్టు ఆదేశించింది. జీవో 99 ప్రకారమే కూల్చివేతలు చేపట్టాలని కోరింది. ఫామ్‌హౌజ్ కూల్చివేయకుండా స్టే ఇవ్వాలన్న పిటిషన్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. కూల్చివేతకు ముందు ఫామ్‌హౌజ్‌కు సంబంధించిన అనుమతి పత్రాలను పూర్తిగా పరిశీలించాలని హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు సూచించింది. హైడ్రా అధికారాలు ఏంటని పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు ప్రభుత్వాన్ని అడిగి తెలుసుకుంది. హైడ్రా జీహెచ్ఎంసీతో కలిసి పనిచేస్తుందని హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. అవుటర్ రింగురోడ్డు(ఓఆర్ఆర్) పరిధిలో చెరువులు, కుంటలను కాపాడటమే హైడ్రా విధి అని అడిషనల్ అడ్వకేట్ జనరల్ హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. హైడ్రా న్యాయవాది విచారణకు రాకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

### ఫామ్ హౌస్ నిర్మాణ అనుమతులపై హైకోర్టు ప్రశ్నలు..

గ్రామపంచాయతీ సర్పంచ్ నిర్మాణానికి అనుమతి ఇచ్చాడని జన్వాడ ఫామ్‌హౌజ్ తరపున పిటిషన్ వేసిన వ్యక్తి తరపు న్యాయవాది కోర్టు తెలిపారు. నిర్మాణానికి అనుమతి ఇవ్వడానికి సర్పంచ్‌కు ఎలాంటి అధికారం ఉందని హైకోర్టు ప్రశ్నించింది. గ్రామపంచాయతీ సెక్రటరీకి మాత్రమే అనుమతులు ఇచ్చే అధికారం ఉందని, సర్పంచ్‌కు లేదని పేర్కొంది.

## వైయస్ జగన్ ను సత్కరించిన రామ గోవిందరెడ్డి..!



అమరావతి,: ఉమ్మడి కడపజిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ రేసులో బ్రహ్మంగారి మఠం మండల జడ్పీటీసి ముత్యాల రామ గోవింద్ రెడ్డి నిలిచారు. కడప జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో చైర్మన్ పదవికి రాజీనామా చేసారు. అయితే చైర్మన్ సీటు ఖాళీ అవడంతో ఎన్నికలకు ముందే రామ గోవిందరెడ్డికి చైర్మన్ పదవి హామీ ఇచ్చారు మాజీ సీఎం జగన్, ఎంపీ అవినాష్ రెడ్డి. ఇచ్చిన హామీ మేరకు నేడు చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించారు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి. నేడు జరిగిన సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చైర్మన్ అభ్యర్థిగా రామ గోవింద్ రెడ్డి పేరు ఖరారు చేసారు. కడప జిల్లాలోని జడ్పీటీసిలందరూ రామ గోవిందరెడ్డి కి మద్దతు తెలపాలని వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేసారు. దాంతో మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డిలతో కలిసి జగన్మోహన్ రెడ్డిని సత్కరించారు జడ్పీటీసి గోవింద రెడ్డి. వైయస్ జగన్మోహన్ రెడ్డికి శాలువా పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు జడ్పీటీసి రామ గోవిందరెడ్డి.

# వానాకాలం రైతు బంధు వెంటనే ఇవ్వాలి

### సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్ డిమాండ్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్ పాల్గొన్నారు, వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ రైతు భరోసా ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఘనంగా ప్రకటించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ఇప్పటికీ దానిపై స్పష్టమైన ప్రకటన చేయడం లేదని అన్నారు రబీ సీజన్ లో గత కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధునే లేటుగా ఇచ్చి చేతులు దులిపేసుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు రేవంత్ సర్కార్ ఇప్పుడు వానాకాలం పంటలు ప్రారంభమై రోజులు గడిచిపోతున్న సర్కార్ లో ఎలాంటి చలనం లేకుండా పోతుందని ఒకపక్క రుణమాఫీ పై రైతుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుందని అర్హులైన చాలామందికి రుణమాఫీ సక్రమంగా జరగడం లేదని దీంతో రైతులు బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతూ ఉన్నారని అన్నారు. మరోపక్క వానాకాలం పంటల సాగులో రైతులు మునిగిపోయారు ఈ నేపథ్యంలో వారికి అందాల్సిన పెట్టుబడి సాయం వారికి అంద కుండ పోతుందని అన్నారు రైతు భరోసా ఇస్తారా లేదంటే రైతుబంధునే ఇస్తారా అన్న తర్జనభర్జనలో రైతులు ఉన్నారని అన్నారు, సమయానికి ఇంత పెట్టుబడి సాయం అందితే రైతులకు ఎంతో ఆసరా అవుతుందని గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రారంభిస్తే క్రమేపి ఆ పథకం లక్ష్యాన్ని నీరు గార్చేలా రేవంత్ సర్కార్ వ్యవహరిస్తుందని అన్నారు, ఇస్తానన్న రైతు భరోసా ఇవ్వకుండా రైతులపై భారం మోపుతోందని విమర్శించారు, రైతులు ఆశగా ఎదురు చూసిన రుణమాఫీ పై రకరకాల కండిషన్లు పెడుతూ దాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని ఇంకా నాన్చుడు ధోరణిలోనే సర్కారు పనిచేస్తుందని అన్నారు వానాకాలం దాటిపోతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడం రైతులను నిరశకు గురి చేస్తుందని పంట సాగు కోసం అప్పులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారని అన్నారు రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజన్ నుంచి రైతుబంధులో మార్పులు వస్తాయని రైతుల ఆశించారు కానీ ఫలితం లేకుండా పోయిందని అన్నారు, రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ ఎకరాకు రూ 5000 ఇచ్చింది అయితే కాంగ్రెస్ దాన్ని రైతు భరోసాగా పేరు మార్చి ఎకరాకు రూ 7500 ఇస్తామని ప్రకటించి ఈరోజు వరకు ఇవ్వకుండా రైతులకు మోసం చేస్తూ వస్తుందని అన్నారు కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది కానీ అధికారం చేపట్టాక ఎవరికి కౌలు భరోసా ఇవ్వలేదని అన్నారు రబీ సీజన్ లో కుడా ఎకరాకు రూ 5000 మాత్రమే ఇచ్చిందని కౌలు రైతులను అసలు పరిగణలోకి తీసుకోలేదు దీంతో ఖరీఫ్ సీజన్ లో అయిన పరిస్థితి మారుతుందని రైతు భరోసాను ప్రభుత్వం ఇస్తుందని అందరూ భావించారు కానీ వాస్తవ పరిస్థితులు దానికి విరుద్ధంగా ఉన్నాయి రైతు రుణమాఫీ చుట్టే అధికార గణమంతా ఉంటే ఇక రైతు భరోసా ఎప్పుడు ఇస్తుందో అర్థం కావడం లేదని అన్నారు ఇదిలా ఉంటే రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులు ఉండగా కౌలు రైతులు 25 లక్షల వరకు ఉంటారని కౌలు రైతులను గుర్తించే విధివిధానాలను మంత్రివర్గ ఉపసంఘం ఇంకా ఖరారు చెయ్యనే లేదు ఇవన్నీ పూర్తి అయితే కానీ రైతు భరోసా పడే అవకాశం లేకుండా పోయిందని ఇటు రైతు బంధు రాక అటు రైతు భరోసా పడక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసాను కౌలు రైతులకు కూడా కౌలు రైతు భరోసాను వెంటనే ప్రకటించకపోతే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల మంత్రుల ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా కార్యదర్శి బాధవత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్.ఆర్ దక్షిణ భాగం భూసేకరణ ప్రారంభించండి...



### ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి..

హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): రీజినల్ రింగు రోడ్డు (ఆర్.ఆర్.ఆర్) ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏమిటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూసేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలన్నారు.. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్.ఆర్.ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..ఏం పురోగతి సాధించారు, దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు.. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారుసీఎస్‌తో పాటు మౌలిక వసతులు,ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్.ఆర్.ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి–ఆమన్‌గల్–షాద్ నగర్–చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్.ఆర్.ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి..సిగ్నల్,ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. రేడియల్ రోడ్లు, ఓ.ఆర్.ఆర్, ఆర్.ఆర్.ఆర్ ల అనుసంధానానికి అనువుగా ఉండాలని,ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు,సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు,నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా టీ సేఫ్ యాప్



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): మహిళల్లో ఉన్న అభద్రత భావాన్ని పోగొట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... మహిళలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శిక్ష, శిక్షణ ఏకకాలంలో అమలైతేనే క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. మహిళల మీద దాడులు జరిగితే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు. మహిళలపై హింస పెరగడానికి డ్రగ్స్, గంజాయి కూడా కారణమవుతున్నాయన్నారు. వాటి కట్టడి కోసం ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. మత్తు బానిసలపై నిఘా పెంచుతామన్నారు. ఆస్పత్రుల్లో పని చేసే డాక్టర్లు కూడా అభద్రతాభావంలో ఉండటం బాధాకరమన్నారు. మహిళా డాక్టర్లకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మంత్రులు, ఉన్నతాధికారులతో త్వరలో కోర్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని శాఖల్లో త్వరలో ఉమెన్ సేఫ్టీ కమిటీలు వేస్తామన్నారు. మహిళా భద్రత కోసం ప్రతి శాఖకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. "అమ్మాయిలు మహిళల భద్రత మీ బాధ్యత అని అన్ని విద్యాసంస్థలకు తెలియ చెబుతాం" అని అన్నారు. అమ్మాయిలను, మహిళలను గౌరవించేలా పాఠశాలల్లో పాఠాలు బోధిస్తామన్నారు. పబ్లిక్ ప్లేసుల్లో ఆసుపత్రిలో సీసీ కెమెరాలను పెంచేలా చర్యలు చేపడతామన్నారు. మహిళా భద్రత కోసం తమ ప్రభుత్వం ప్రారంభించిన టీ సేఫ్ యాప్ బాగా పనిచేస్తుందన్నారు. టీసేఫ్ యాప్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందన్నారు. ఈ యాప్‌ను ప్రారంభించేందుకు ఏడు రాష్ట్రాలు ముందుకొచ్చాయన్నారు. టీసేఫ్ యాప్‌కు మరింత ప్రచారం కల్పిస్తామన్నారు. ఆటోలు, క్యాబుల్లో టీ సేఫ్ నెంబర్లను ప్రచారం చేస్తామన్నారు. మహిళా భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను త్వరలో సీఎంకు సమర్పిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు.

## మళ్ళీ మొదలైన ఉజ్వల్ భారత్ పథకం



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): మోదీ ప్రభుత్వం ఉజ్వల్ పథకాన్ని తిరిగి ప్రారంభించింది. ఈ పథకం రెండో ఫేజ్ కింద ఇప్పటికే 2.34కోట్లమంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారు. ఇందు కోసం దరఖాస్తు చేసుకునేవారు ఎస్సీ, ఎస్టీ, ఎంబీసీ వర్గాలకు చెందిన మహిళలై ఉండాలి. 18సంవత్సరాల వయసు నిండటంతో పాటు మరో ఎల్పీజీ కనెక్షన్ ఉండకూడదు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నెంబరు తీసుకొని దగ్గరలోని ఎల్పీజీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ను సంప్రదించొచ్చు.

## దేవుడిపై ఒట్టేసి సీఎం రేవంత్ ఇచ్చిన హామీని గుర్తు చేస్తున్న గులాబీ నేతలు




తెలంగాణలో మాఫీ మంటలు చెలరేగుతున్నాయి. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ హామీ నెరవేర్చామని ప్రభుత్వ పెద్ద చెబుతుంటే.. ఇది పాక్షిక రుణమాఫీ అంటూ విపక్ష పార్టీ బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తోంది. ఆగస్టు 15లోగా వందశాతం రుణమాఫీ చేస్తామని దేవుడిపై ఒట్టు పెట్టి చెప్పిన సీఎం రేవంత్ హామీని గుర్తు చేస్తున్నారు గులాబీ నేతలు. సీఎం రేవంత్ యాదాద్రి లక్ష్మీ నర్సింహాస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారని, ఆ పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం రేపు యాదాద్రిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నట్టు మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటించారు. ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచాలని యాదగిరి నరసింహాస్వామిని వేడుకుంటామన్నారు హరీష్‌రావు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



## 'హరేకృష్ణ' టెంపుల్.. 430 అడుగులు!

### హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్మాణం

### గోష్పాద క్షేత్రంలో ఆరెకరాల స్థలంలో..



హైదరాబాద్ :హైదరాబాద్ నగరం మరో ఆధ్యాత్మిక కట్టడానికి ముస్తాబవుతోంది. హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 'హరే కృష్ణ హెరిటేజ్ టవర్' పేరుతో 430 అడుగుల ఎత్తులో అద్భుతమైన దేవాలయాన్ని నిర్మించనున్నారు. నార్సింగిలోని గోష్పాద క్షేత్రంలో ఆరు ఎకరాల స్థలంలో నిర్మించనున్నారు. శ్రీరాధా, కృష్ణుల అద్భుతమైన విగ్రహాలతో పాటు సీతారామచంద్రులు, గౌర నితాయి విగ్రహాలను ఈ దేవాలయంలో ప్రతిష్ఠించనున్నారు. శ్రీనివాస గోవిందుడి కోసం పూర్తిగా రాతి నుంచి దేవాలయాన్ని చెక్కనున్నారు. ఈ ప్రాజెక్టులో కాకతీయులు, చాళుక్యులు, ద్రవిడ సంస్కృతి, విభిన్నమైన పురాతన కాలం నాటి దేవాలయ కట్టడాల సంస్కృతి ఉట్టిపడేలా నిర్మాణాలు చేపట్టనున్నారు. శ్రీకృష్ణ గోసేవ మండల్ ఈ ప్రాజెక్టుకు భూసేవక్‌లుగా వ్యవహరించనున్నారు. ఈ క్యాంపస్‌లో లైబ్రరీ, మ్యూజియం, థియేటర్, పిల్లలు, యువతకు ఆధ్యాత్మిక, సంస్కృతి, సంప్రదాయాలపై బోధనలు చేసేందుకు భగవద్గీత హాల్స్ నిర్మించనున్నారు. ఇక, ఈ దేవాలయ నిర్మాణానికి సంబంధించి అనంత శేష స్థాపన కార్యక్రమం ఈ నెల 23వ తేదీన జరగనుంది. కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే హరేకృష్ణ మూమెంట్ చైర్మన్ శ్రీమధు పండిట్ దాస ప్రభుజీ, అక్షయ పాత్ర ఫౌండేషన్ చైర్మన్ శ్రీసత్య గౌర చంద్ర దాస ప్రభు జీ తదితరులు పాల్గొననున్నారు.౦

### మలేషియా ప్రధానికి స్పెషల్ మిల్లెట్ లంచ్..

## మెనూలో ఏం ఉన్నాయంటే..!




మలేషియా ప్రధాని అన్వర్ బిన్ ఇబ్రహీం మూడు రోజుల భారత పర్యటన నిమిత్తం సోమవారం సాయంత్రానికి ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ అన్వర్‌బిన్‌కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు ప్రధానుల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఆ తర్వాత ప్రధాని మోదీ భారతీయ మలయ్ వంటకాల తోపాటు మిల్లెట్లను హైలెట్ చేసేలా గ్రాండ్ లంచ్‌ను ఏర్పాటు చేశారు. మెనూలో ఏం ఉన్నాయంటే.. మెనూలో భారతీయ, ఆగ్నేయాసియా రుచులను అందంగా మిళితం చేసేలా విభిన్న వంటకాలను అందించింది. ఇందులో నూడుల్స్, కూరగాయలు, స్పైసి వంటకాలు, కొబ్బరితో చేసినవి ఉన్నాయి. ఇక తీపి, కారంతో మిళితం చేసే పెర్ల్ మఖానీ వొంటన్, పెర్ల్ మిల్లెట్, కాటేజ్ చీజ్ తదితరాలు ఉన్నాయి. అలాగే మిక్సడ్ ఫ్రూట్స్, వెజిటేబుల్స్‌తో తయారు చేసినన సలాడ్, రుచికరమైన కబాబ్‌లకు రిఫ్రెష్ బ్యాలెన్స్‌లో ఉల్లిపాయలు, బెంగాలీ పంచ్ ఫోరాన్ మసాలాలు, జీలకర్రతో వండిన బ్రెడ్జ్, బటన్ మష్రూమ్‌లు ఉన్నాయి. ఇవికాక మిల్లెట్‌కి సంబంధించి రాగి, బచ్చలి, జీడిపప్పుతో చేసిన కుడుములు, బంగాళదుంప జీడిపప్పుతో చేసిన మిల్లెట్ కుడుము విత్ బచ్చలి కూర గ్రేవీ, గుజరాతీ ఖట్టి మీఠీ దాల్, పులిహోర తదితరాలతో మలేషియా ప్రధానికి గొప్ప విందును ఏర్పాటు చేశారు మోదీ. కాగా, 2023 అధికారికంగా మిల్లెట్ సంవత్సరంగా ప్రకటించినప్పటి నుంచి అంతర్జాతీయ ఆదరణ లభించేలా మెల్లెట్స్‌తో ఎలాంటి వైవిధ్యమైన వంటకాలు చేయొచ్చు తెలిపేలా భారతీయ వంటకాలతో చాటి చెబుతోంది.

### ఇంఛార్జి హోదాలో అభయ్ పాటిల్..

## కన్ఫ్యూజన్‌లో తెలంగాణ బీజేపీ శ్రేణులు



హైదరాబాద్,: తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇంఛార్జిగా కర్ణాటక నేత అభయ్ పాటిల్‌ను నియమించింది ఆ పార్టీ అధిష్టానం. కానీ నేతలు మాత్రం ఇంఛార్జి నియామకం జరగలేదని అంటున్నారు. దీంతో తెలంగాణ వ్యవహారాల ఇంఛార్జి ఎవరనే అంశం చర్చకు దారి తీసింది. హైదరాబాద్ వేదికగా తెలంగాణ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇంఛార్జి హోదాలో అభయ్ పాటిల్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వచ్చారు. అభయ్ పాటిల్ నియామకం జరగలేదని రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు. దీంతో రాష్ట్ర ఇంఛార్జిగా హోదాలో పార్టీ పంపితేనే తాను సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వచ్చానని సభా వేదికపై అభయ్ పాటిల్ తెలిపారు. పార్టీ ఎక్కడికి పంపినా తాను వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని..సొంతంగా తాను ఇక్కడికి రాలేదని అభయ్ పాటిల్ స్పష్టం చేశారు. మరోవైపు తెలంగాణ బీజేపీ అధికారిక వెబ్‌సైట్‌లో తెలంగాణ బీజేపీ ఇంఛార్జిగా అభయ్ పాటిల్ ఫోటోతో పేరు సైతం ఉండడంతో కమలం శ్రేణులు అయోమయానికి గురవుతున్నారు.

### స్పష్టత ఇచ్చిన కిషన్ రెడ్డి

గత వారం తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇంఛార్జిగా తరుణ్ ఛుగ్ స్థానంలో కర్ణాటక బీజేపీ నేత అభయ్ పాటిల్‌ను అధిష్టానం నియమించిందని వార్తలు వచ్చాయి. దీనిపై కిషన్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన బీజేపీ వ్యవహారాల ఇంఛార్జిగా అభయ్ పాటిను నియమించినట్లుగా వార్తలు వస్తున్నాయని, కానీ కేంద్ర అధిష్టానం ఎవరిని నియమించలేదని స్పష్టం చేశారు.


### నా పేరుతో ఏ ఫాంహౌస్ లేదు..

## రేవంత్ ఫాంహౌజ్ ఎక్కడుందో చూపిస్తా




హైదరాబాద్,: జన్వాడ ఫామ్‌హౌజ్ వ్యవహారం కోర్టుకి ఎక్కిన వేళ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఆ ఫామ్ హౌజ్ తనది కాదని, నిబంధనలకు విరుద్ధంగా అది కట్టి ఉంటే తాను కూల్చివేయిస్తానని అన్నారాయన. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులపైనా ఆయన విమర్శలు సంధించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. నా పేరుతో ఏ ఫాంహౌజ్ లేదు. నా ఫ్రెండ్ ఫాంహౌజ్ లీజ్‌కు మాత్రమే తీసుకున్నా. ఫాంహౌజ్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే నేనే కూలగొట్టిస్తా. నాకు కాదు.. కాంగ్రెస్ బడా నేతలకే ఫాంహౌజ్‌లు ఉన్నాయి. పొంగులేటి, మహేందర్‌రెడ్డి, మధుయాష్కీలకే ఎఫ్‌టీఎల్‌లో ఫాంహౌజ్‌లు ఉన్నాయి. రేవంత్ ఫాంహౌజ్ ఎ?క్కడుందో కూడా చూపిస్తా. హైడ్రానో.. అమీబానో తీసుకుని పోదాం అని మండిపడ్డారాయన. పొంగులేటి తమ్ముడు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉన్నారు. వివేక్ ఫాంహౌజ్‌ను ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలా కట్టారు?. మంత్రుల ఫాంహౌజ్‌లతోనే కూల్చివేతలు ప్రారంభించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారాయన.

# బయటపడ్డ బహిరంగ రహస్యం



ప్రపంచమంతా మలయాళ సినిమాలను పొగుడుతూ, తాజా జాతీయ అవార్డుల్లోనూ దేశమంతటిలోకీ ఉత్తమ సినిమాగా మలయాళ చిత్రమే నిలిచిన పరిస్థితుల్లో... ఆ పరిశ్రమలో పైకి కనిపిస్తున్న మంచితో పాటు కనిపించని దుర్లక్షణాలూ అనేకం ఉన్నాయని బహిర్గతమైంది. మలయాళ సినీ పరిశ్రమలో మహిళల స్థితిగతులపై కేరళ ప్రభుత్వం 2017 జూలైలో వేసిన హేమ కమిటీ నివేదిక బయటకు రావడంతో తేనెతుట్టె కదిలింది. నాలుగేళ్ళ పైచిలుకుగా కేరళ ప్రభుత్వం గుట్టుగానే అట్టి పెట్టిన ఈ నివేదిక న్యాయస్థానంలో, రాష్ట్ర సమాచార కమిషన్‌లో అనేక పోరాటాల అనంతరం సోమవారం బాహ్యప్రపంచానికి అందుబాటులోకి వచ్చింది. సున్నిత సమాచారం, వ్యక్తుల వివరాల పేజీలను మినహాయించి బయటకొచ్చిన మిగతా నివేదిక అంశాలపై దేశవ్యాప్త చర్చ రేగుతోంది. ఏడెనిమిదేళ్ళ క్రితమే అంతర్జాతీయంగా 'మీ టూ' ఉద్యమం, ఆపైన భారత సినీరంగంలోనూ 'క్యాస్టింగ్ కౌచ్' వివాదాలు, ఆడవాళ్ళు పని కావాలంటే లైంగిక లబ్ధి కలిగించేలా 'కమిట్‌మెంట్' ఇచ్చి, 'కాంప్రమైజ్' కావాల్సి వస్తోందనే ఆరోపణలు చూశాం. అయినా సరే... మలయాళ నటులు, పరిశ్రమ నిపుణుల్ని పలువురిని ఇంటర్వ్యూ చేసి హేమ కమిటీ వెల్లడించిన అంశాలు నివ్వెర పరుస్తున్నాయి. సెట్‌లో స్త్రీలపై లైంగిక వేధింపులు, తాగివచ్చి వారు బస చేసిన గది తలుపులు కొట్టడాలు, 10-15 మంది శక్తిమంతమైన లాబీ గుప్పెట్లో మలయాళ చిత్రసీమ లాంటి సంగతులను కమిటీ కుండబద్దలు కొట్టింది. కోల్‌కతాలో విధినిర్వహణలో డాక్టర్‌పై హత్యాచార ఘటనతో అట్టుడుకుతున్న దేశంలో సినీరంగ స్త్రీల పరిస్థితీ ఏమంత భిన్నంగా లేదని తేలిపోయింది. అత్యంత సంచలన అంశాలేమీ బయటపెట్టకుండా కమిటీ పెద్దమనిషి తరహాలో నివేదికను ఇచ్చిందనే అధిక్షేపణలూ లేకపోలేదు. ఆ మాటెలా ఉన్నా పరిశ్రమలోని అవాంఛనీయ ధోరణుల్ని బయటపెట్టి, ప్రజాక్షేత్రంలో వాటిపై చర్చ లేవనెత్తడంలో విజయం సాధించింది. స్టెనోగ్రాఫర్ కానీ, కనీస ఇతర సౌకర్యాలు కానీ లేకున్నా సరే, అనేక అవరోధాలను అధిగమించి మరీ ఈ కమిటీ 233 పేజీల నివేదిక సిద్ధం చేసింది. నివేదికలో బలాబలాలు ఏమైనప్పటికీ, సినీసీమలోని చీకటి కోణంపై దర్యాప్తు జరిపి ఇలాంటి నివేదిక ఒకటి వెలువడడం దేశంలో ఇదే తొలిసారి. నిజానికి, అనివార్య పరిస్థితుల్లోనే ప్రభుత్వం ఈ సంఘాన్ని వేయాల్సి వచ్చింది. ఓ ప్రముఖ నటిని కిడ్నాప్ చేసి, హీరో దిలీప్ కదులుతున్న కారులో జరిపిన లైంగిక అత్యాచారంతో 2017 ఫిబ్రవరిలో మలయాళ చిత్రసీమ అట్టుడికింది. రాష్ట్రమంతా నిరసనలు, 'ఉమెన్ ఇన్ సినిమా కలెక్టివ్' బృందం డిమాండ్ల మేరకు కేరళ సర్కార్ రిటైర్డ్ హైకోర్ట్ జడ్జి కె. హేమ సారథ్యంలో త్రిసభ్య సంఘం వేయక తప్పలేదు. తెలుగు టి శారద కూడా అందులో మెంబరే! ఆ కమిటీ 2019 డిసెంబర్ 31కే తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఉద్యమకారులు పదే పదే అభ్యర్థించినా, సినిమావాళ్ళ ప్రైవసీకి భంగమంటూ సర్కార్ ఇన్నేళ ళ్ళగా ఆ నివేదికను తొక్కిపెట్టింది. అదేమంటే, అది న్యాయవిచారణ సంఘం కాదు గనక నివేదిక బయటపెట్టాల్సిన బాధ్యత లేదు పొమ్మంది. నివేదిక విడుదలను ఆపాలన్న ఓ నటి అభ్యర్థనను సైతం హైకోర్ట్ తాజాగా తోసిపుచ్చడంతో... చివరకు నివేదిక బహిర్గతమైంది. తళుకుబెళుకుల సినీరంగానికి అంచున... సహజంగానే అనేక బలహీనతల నీలి నీడలు పరుచుకొని ఉంటాయని ప్రపంచానికి తెలుసు. అది ఒక్క మలయాళ సినీసీమకే పరిమితం కాదు. అందం, ఆనందం, ఆర్థిక ప్రయోజనం, పదుగురిలో పాపులారిటీ, పలుకుబడి పోగుబడినందున అన్ని భాషల సినీ రంగాల్లోనూ ఉన్నదే! కాకపోతే, తొందరపడి ఎవరూ బాహాటంగా ప్రస్తావించని చేదు నిజమది. లైంగిక వేధింపులు సహా ఆవేదన కలిగించే అనుభవాలు అనేకమున్నా, ఆడవాళ్ళు ఆ మాట బయటకు చెప్పరు. చెబితే పరిశ్రమలో అప్రకటిత నిషేధం సహా ఇంకా అనేక ఇతర వేధింపులు తప్పని దుఃస్థితి. ఆది నుంచి ఈ రుగ్మతలు ఉన్నవే. 'సినీరంగంలో స్త్రీలు నిత్యం ఎదుర్కొంటున్న భూతం లైంగిక వేధింపులు' అని కమిటీ తెగేసి చెప్పడంతో మేడిపండు పగిలింది. మన యావత్ భారతీయ సినీ రంగానికి ఇది ఒక మేలుకొలుపు. అన్ని భాషల్లోనూ కలల వ్యాపారంలో కొనసాగుతున్న పితృస్వామ్య భావజాలం, లైంగిక దుర్విచక్షణ, వేతన వ్యత్యాసాలు సహా అనేక అవలక్షణాలపై మనకు చెంపపెట్టు. చిత్రం ఏమిటంటే, ప్రైవేట్ పరిశ్రమల్లో పని పరిస్థితులకు సైతం ప్రభుత్వ షరతులు, చట్టాలు వర్తిస్తాయి. ఎప్పుడో సినీరంగాన్ని ఒక పరిశ్రమగా గుర్తించినట్టు కేంద్ర సర్కార్ ప్రకటించినా దాని వల్ల ఒనగూడిన ప్రయోజనాలేవో అర్థం కాదు. కళ, వ్యాపారపు కల కలగలిసిన సృజనశీల పరిశ్రమకు చట్టాలు చేయడం అంత సులభం కాకపోవచ్చు. కానీ, మగవారితో సమానంగా ఆడవారికి వేతనం మాట దేవుడెరుగు... మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకొనే మరుగు స్థలాల లాంటి కనీస వసతులైనా కల్పించలేమా సమ్మతితో పని లేకుండా ఆడవారితో ఎలాగైనా ప్రవర్తించవచ్చని భావిస్తున్న పని ప్రదేశంలో తగినంత బాధ్యత, భద్రత పెంపొందించేలా చేయలేమా? సమాజంగా మనం, సర్కారుగా పాలకులు సినీ పరిశ్రమపై ఆలోచించాల్సిన ఇలాంటి అంశాలు అనేకం. ఎప్పటి నుంచో ప్రత్యేక సినిమా విధానం తెస్తామని ఊరిస్తున్న కేరళ సర్కార్ సినీసీమలో వేతన ఒప్పందాలు, భద్రత అమలుకు సంబంధించి హేమ కమిటీ సిఫార్సులపై ఇకనైనా దృష్టి పెట్టాలి. పనిచేయడానికి ఒకమ్మాయి ఇంటి గడప దాటి వచ్చిందంటే సర్వం సమర్పించడానికి సిద్ధమైనట్టేనని చూసే పురుషాహంకార దృష్టి ఇకనైనా మారాలి. అన్ని పనిప్రదేశాల లానే సినీ రంగంలోనూ స్త్రీలకు సురక్షితమైన, భద్రమైన వాతావరణం కల్పించడం అంతర్జాతీయ స్థాయికి ఎదిగామని భుజాలు ఎగరేస్తున్న మన సినీ పరిశ్రమ కనీస బాధ్యత.

# నాణ్యమైన పరిశోధన లేకుంటే..




విశ్వవిద్యాలయాలలో అన్నికోర్సుల్లో పరిశోధనలు వేగంగా జరుగుతున్నాయి. ఈ రంగంలో ఎదురయ్యే సమస్యలు ఇతర పరిశోధనా రంగాలకు కూడా వర్తిస్తాయి. సాధారణంగా పరిశోధన పట్ల స్వతహాగా ఆసక్తి కంటే, పీజీ అయిన వెంటనే హాస్టల్‌లో భోజనం, వసతి, ఇతర ఆర్థిక అవసరాల కోసం వెంటనే వేరే ఆదాయ మార్గం కనిపించక పోవటంతో విద్యార్థులు పీహెచ్‌డీలో ఎక్కువమంది చేరుతున్నారు. ఈ కోర్స్‌లో సీటు లభించగానే కనీసం 3-4 సంవత్సరాలపాటు కొంత రిలీఫ్ దొరుకుతుంది. యూజీసీ ఇతర సంస్థల నుండి కొంత ఆర్థిక వెసులుబాటు కూడా లభి స్తుంది. కానీ పరిశోధకుడు తాను ఎంచు కున్న పరిశోధనా అంశంపై లోతైన అధ్య యనం, అన్వేషణ, ఆలోచన చేయకుండానే రీసెర్చ్ టాపిక్‌ని ఎంచుకుంటున్నాడు. ఆ రంగానికి సంబంధించిన సమగ్ర సమాచా రం, సాహిత్యం, విమర్శనాత్మక వ్యాసాలు, పరిశోధనా నివేదికలు (రిపోర్టులు), గ్రంథ సూచీలు, సమీక్షలు వచ్చాయా లేదా అనే విషయాలను పట్టించుకోకుండానే పరిశోధకులు పీహెచ్‌డీ కోర్సుల్లో చేరి పరిశోధనా టాపిక్‌ను వేగంగా ఎంచు కుంటున్నారు. తీరా పరిశోధనకు ఉపక్రమించాక తగినంత సమాచారం లభించక పరిశోధకుడు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు.

### డాక్టరేట్‌ను డిగ్రీగా భావించి..

పరిశోధకుడికి పరిశోధనా అంశంపై స్వతహాగా ఆసక్తి, అభిరుచి, లేకపోతే ఆ పరిశోధన కూడా మొక్కుబడిగా, నిస్సారం గా కొనసాగుతుంది. పరిశోధనా ఫలితా లు కూడా అలాగే పేలవంగా వస్తాయి. అందుకే చాలామంది పరిశోధకులు ఒకసారి పీహెచ్‌డీ అవార్డు అందుకున్నాకా, కనీసం తమ పరిశోధనా థీసిస్ మొహం కూడా చూడరు. దీనిని పీహెచ్‌డీని విద్యారంగంలో సాధించదగిన ఉన్నత డిగ్రీగా భావిస్తారు. ఈ డిగ్రీతో ఉద్యోగం దొరికాక తమ పేరుకు ముందు డాక్టర్ అనే పదాన్ని చూసుకొని సంతృప్తి పడతారు. డాక్టరేట్ అనేది ఒక ప్రాథమిక సోపానం అనే విషయాన్ని మరచిపోయి అంతిమ, అత్యుత్తమ డిగ్రీగా భావిస్తారు. ఒక విషయాన్ని ఒక పరిశోధనా దృష్టితో చూడటానికి మాత్రమే పీహెచ్‌డీ ఉపయోగపడుతుంది. చాలా మంది పోస్ట్ డాక్టోరల్ వర్క్‌ను చేపట్టటం లేదు. విద్యా దాహం, పరిశోధనా దృష్టి నిరంతరం కొనసాగే వ్యాపకం, వ్యసనం కావాలి. తాము చేసిన పరిశోధనా రంగలో ప్రపంచ వ్యాప్తంగా నూతన పోకడలు, వినూత్న అంశాలు, పరిశోధనా పురోగతిని వివిధ మాధ్యమాల్లో గమనిస్తుండాలి. పరిశోధకుడు తనకు తాను అప్‌డేట్ అవుతూ ఉండాలి. తరచుగా పరిశోధనా జర్నల్స్‌ను చదవాలి. నిత్యం తమ సబ్జెక్ట్‌పై సమకాలీన విషయాలపై నూతన తరానికి పనికి వచ్చే రచనలను సులభ భాషలో పత్రికలు, పరిశోధనా జర్నల్స్‌లో రాస్తూ ఉండాలి. ఇతరులు రాస్తున్న వాటిని చదువుతూ తమ అవగాహనా పరిధిని పెంచుకోవాలి. విద్య నిరంతరం కొనసాగే ప్రక్రియ. ఒక డిగ్రీతో, ఉద్యోగంతో జ్ఞానాన్వేషణ అంతం కాదు.

### సబ్జెక్టును గైడ్ బలవంతంగా రుద్దితే..!

చాలామంది పరిశోధక సూపర్ వైజర్లు తమకు ఆసక్తి, పరిచయం ఉన్న అంశాలపైనే లేదా ప్రత్యేక విభాగంలోనే తమ స్కాలర్లకు రీసెర్చ్ టాపిక్‌లను ఇస్తూ కొన్నిసార్లు బలవంతంగా రుద్దుతుంటారు. అయితే ఈ రోజుల్లో పరిశోధకుని ఆసక్తితో పాటు ఉద్యోగ, ఉపాధి అవసరాన్ని గమనించి ఆ టాపిక్ ఇవ్వడం కూడా అవసరమే. అలాగే చాలా మంది పర్యవేక్షకులకు ఒక బలహీనత ఉంటుంది. తాము చెప్పిందే వేదం అనుకుంటారు. రీసెర్చ్ స్కాలర్ భావజాలం, అభిరుచి, అభినివేశం, స్వయం నిర్ణయాలు, భిన్న వ్యక్తిత్వం వారికి నచ్చవు. అప్పుడు విధిలేక పరిశోధకుడు తన పర్యవేక్షకుడి నిర్ణయం మేరకు డిగ్రీ కోసం తమ ఆసక్తిని చంపుకుని రాజీపడతారు. లేదా రీసెర్చినే మధ్యలో వదిలేస్తారు. సూపర్ వైజర్లకు చాలా మందికి రీసెర్చ్ స్కాలర్ల పట్ల చిన్న చూపు ఉంటుంది. వారితో వెట్టి చాకిరీ చేయించుకొన్న సందర్భాలు, హేళన చేసి, చిన్న బుచ్చిన ఉదంతాలు కూడా లేకపోలేదు. కొన్నిచోట్ల మహిళా స్కాలర్ల పట్ల లైంగిక వేధింపులు, అనుచిత ప్రవర్తనలపై ఆరోపణలు వచ్చిన ఉదాహరణలు ఉన్నాయి. ఇలాంటి కేసులు చాలావరకు స్కాలర్ల భవిష్యత్తు దృష్ట్యా వెలుగు చూడవు. అందరినీ ఒకే గాటన కట్టలేము. మినహాయింపులు ఎక్కడైనా ఉంటాయి.

### పరిశోధనతోటే ప్రగతి బాట

విశ్వవిద్యాలయాల్లో అప్పుడప్పుడు కొన్ని అపశృతులు దొర్లినా ప్రజాస్వామ్య వాతావరణం ఉంటుంది. పరిశోధన చేసే వారిలో అత్యధికులు అట్టడుగు సామాజిక వర్గాల వాళ్లే కావటం హర్షనీయం. ప్రస్తుతం మన దేశ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యకు, పరిశోధనలకు బడ్జెట్‌లో కేటాయింపులు ప్రతి సంవత్సరం గణనీయంగా పడిపోతున్నాయి. యూజీసీ ప్రాధాన్యత తరిగిపోయింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన విశ్వ విద్యాలయ స్థాయి, పరిశోధనల స్థాయి కూడా క్రమంగా పడిపోతుంది. నిధులు, వసతులు సమకూర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుంది. గత 15 ఏళ్లుగా ప్రొఫెసర్ల నియామకాలు నిలిచిపోయాయి. పార్ట్ టైం, గెస్ట్ లెక్చరర్లతో అతి కష్టంగా విద్యాబోధన జరుగుతుంది. ఇక ఇతర సిబ్బంది నియామకాలు కూడా నిలిచిపోయాయి. ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు వసతుల లేమితో అవస్థలు పడుతున్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను దేశ భవిష్యత్తుగా భావించాలి. నిరర్థక ఖర్చుగా చూడరాదు. యువత భవిష్యత్తుకు, దేశ ప్రతిష్టకు విద్యపై పట్టే ప్రతిపైసా పెట్టుబడిగా చూడాలి. నాణ్య మైన విద్య, పరిశోధన లేకుండా ఏ దేశం కూడా ప్రగతి సాధించలేదు.

# కెనడాలో భారతీయ విద్యార్థుల కష్టాలు..

భారతదేశంలోని విద్యార్థులకు అత్యంత ఇష్టమైన నాలుగు గమ్యస్థానాలలో కెనడా ఒకటి. కెనడాకు వెళ్లే 72 శాతం మంది భారతీయ విద్యార్థులు పోస్ట్ గ్రాడ్యుయేట్ వర్క్ పర్మిట్ పొందాలని కోరుకుంటారు, అయితే 60 శాతం మంది కెనడాలో శాశ్వత నివాసం పొందాలని ఆకాంక్షిస్తారు. 2023 నాటికి, భారతదేశం నుండి దాదాపు 3,30,000 మంది కొత్త వలసదారులు (విద్యార్థులతో సహా) కెనడాలో నివసిస్తున్నారు.

### అద్దెలు చెల్లించడానికి సరిపోక..

ఇటీవలి కాలంలో కెనడాలో విద్య, ఉపాధి లక్ష్యాలను సాధించడంలో భారతదేశంలోని విద్యార్థులు చాలా కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఇందులో మొదటిది సౌకర్యవంతమైన వసతి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 3.45 లక్షల గృహ యూనిట్ల కొరత ఉంది. భవిష్యత్తులో 35 లక్షల యూనిట్లకు పైగా గృహాల కొరతను అంచనా వేసింది, అంటే ప్రస్తుత కొరత కంటే 10 రెట్లు ఎక్కువ. చాలా ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులకు సరిపడా వసతి గృహాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె వసతి కోసం వెతుక్కోవాల్సి వస్తోంది. గత సంవత్సరం వరకు విదేశీ జీఐసీ ( విద్యార్థి ఒక సంవత్సరం పాటు వారి జీవన వ్యయాలను కవర్ చేయడానికి తమ వద్ద నిధులు ఉన్నాయని ప్రభుత్వానికి అందించాల్సిన హామీ) దీనిని కెనడా ప్రభుత్వం పెంచేసింది. దీంతో పెరుగుతున్న అద్దెలతో, జీఐసీ కింద వచ్చే రాబడి తమ అద్దెలకు చెల్లించడానికి కూడా సరిపోవడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

### తగ్గిపోతున్న పార్ట్‌టైమ్ జాబ్స్

అంతేకాకుండా, విద్యార్థులకు కళాశాలలు వసూలు చేసే



ట్యూషన్ ఫీజు రెసిడెంట్ కెనడియన్లు చెల్లించాల్సిన దానికంటే ఎక్కువ. ఇప్పుడు పని దొరకడం చాలా కష్టంగా ఉంది. వైరల్ అయిన సోషల్ మీడియా పోస్ట్ ప్రకారం 600-700 మంది విద్యార్థులు పార్ట్‌టైమ్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోవడానికి దుకాణాలు, రెస్టారెంట్‌ల వెలుపల గంటల తరబడి పొడవాటి క్యూలలో నిలబడుతున్నారు. అంతేకాకుండా, అనేక ప్రాంతీయ ప్రభుత్వాలు విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసిన తర్వాత వర్క్ పర్మిట్‌ల నిబంధనలను మారుస్తున్నాయి. ఉదాహరణకు, ప్రిన్స్ ఎడ్వర్డ్ ఐలాండ్ తూర్పు ప్రావిన్స్‌లో, ఆరోగ్య సంర క్షణ, ప్రాథమిక విద్య వంటి కొన్ని ఎంపిక చేసిన పని రంగాలలో మాత్రమే ఇప్పుడు కొత్త వలసదారులకు శాశ్వత నివాసం ఇవ్వబడుతుంది. దీంతో చాలా మంది భారతీయ విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసిన తర్వాత కెనడా వదిలి వెళ్ళవలసి వస్తుంది.

### మధ్యలో నిబంధనలు మార్చవద్దు!

కానీ ఇప్పుడు వారి అవకాశాలు మసకబరుతున్నాయి. ప్రిన్స్ ఎడ్వర్డ్ ఐలాండ్‌లోని భారతీయ విద్యార్థులు ప్రాంతీయ ప్రభుత్వం చేసిన ఈ నిబంధనల మార్పులకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. తమ అకడమిక్ ప్రోగ్రామ్ మధ్యలో వీసా పొడిగింపు, వర్క్ పర్మిట్ల నిబంధనలు మార్చరాదని డిమాండ్ చేస్తున్నారు. స్టడీ పర్మిట్‌లు పొందినప్పుడు అమలులో ఉన్న నిబంధనలనే తమకు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నారు.